యాకయ్య హత్యకేసులో ఇద్దరి అరెస్టు


నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్పీ

ఐదు బుల్లెట్లు, మ్యాగ్జిన్ స్వాధీనం

జిల్లాలో సంఘ విద్రోహులకు స్థానం లేదు

ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

3

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 మహబూబాబాద్
బుధవారం 30, ఆగస్టు 2017

కాలేజీ ఆటలు

ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు కోటలు దాటినా.. చేతలు గడపదాటడం లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు క్రీడాభాగ్యం దక్కని తీరు గురించి తెలుసుకుంటే ఎవరైనా ఇదే అభిప్రాయానికి వచ్చేస్తారు.. పాఠశాల దశ దాకా ఆటల్లో ఆరితేరిన ఎందరో విద్యార్థులు గవర్నమెంటు కాలేజీల గడప తొక్కేసరికి క్రీడలకు దూరమవుతున్నారు.. ఇందుకు కారణం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏ ఒక్క కాలేజీలోనూ ఫిజికల్ డైరెక్టర్(పీడీ) లేకపోవడమే. జూనియర్ కళాశాల అంటే చదువులకు మాత్రమే పరిమితమనే అభిప్రాయం వచ్చేలా నిర్వహణ తీరు ఉందనేది దాచినా దాగని సత్యం. ఈ ప్రతికూల ముద్రను తొలగించుకునే దిశగా అడుగులు పడాల్సిన అవసరం ఉంది.

- మహబూబాబాద్ ఎడ్యుకేషన్


మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

- బోసిపోతున్న కళాశాలల మైదానాలు
- నిరుపయోగంగా క్రీడా సామగ్రి
- ఆటలాడించే వారే లేరు
- ఏళ్లుగా భర్తీకి నోచుకోని పీడీ పోస్టులు
- క్రీడాసక్తి ఉన్న విద్యార్థుల్లో నైరాశ్యం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి

సెంటర్‌స్ప్రెడ్‌లో..

రేషన్ షాపుల ద్వారా... బతుకమ్మ చీరలు

- 18 ఏళ్లు నిండిన వారికి అందజేత..
- జిల్లాలో 2.69 లక్షల మహిళలకు కానుక
- 553 రేషన్ షాపుల ద్వారా సరఫరా
- వచ్చేనెల 18 నుంచి 20 వరకు పంపిణీ
- ఫొటో గుర్తింపుకార్డు తప్పనిసరి



2


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

జానపద కళలను బతికించుకుందాం

8

పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేయాలి...

కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

త్వరలోనే అందరికీ పింఛన్లు

కలెక్టర్ ప్రీతీమీనా

ప్రపంచ జానపద కళా దినోత్సవం సందర్భంగా మానుకోటలో జానపద కళాజాతర

ర్యాలీని ప్రారంభించిన సంఘం గౌరవ రాష్ట్ర అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు


మహబూబాబాద్‌లో సంప్రదాయ కళా నృత్యాలతో ర్యాలీగా వెళ్తున్న జానపద కళాకారులు

బతుకమ్మ పండుగకు చీరెలు

కేసముద్రం : తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగను నిరుపేద మహిళలు మరింత సంతోషంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చీరెలను ఉచితంగా పంపిణీ చేయనుంది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న చేనేత కార్మికులను ఆదుకునేందుకు వారు ఉత్పత్తి చేస్తున్న చీరెలను భారీ మొత్తంలో ప్రభుత్వం కొనుగోలు చేసి మహిళలకు అందించనుంది. ఈ చీరెల పంపిణీ కార్యక్రమం బహుళ ప్రయోజనకారిగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. రంజాన్ పండుగకు జిల్లాలోని పూర్తి మండలాలున్న నియోజకవర్గాలకు ఇఫ్తార్ విందు కోసం నిధులు కేటాయించింది. ఇందులో భాగంగా మహబూబాబాద్ పట్టణం, నియోజకవర్గానికి రూ.3లక్షలు, డోర్నకల్ నియోజకవర్గానికి రూ.2లక్షలు వెరసి రూ.5లక్షలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి ఇఫ్తార్ విందులను విజయవంతంగా నిర్వహించింది. క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఇదే క్రమంలో అత్యధిక జనాభా ఉన్న హిందువులకు సైతం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక పండుగకు కుల, మతాలకతీతంగా చీరెలను అందించనున్నారు. బతుకమ్మ చీరెల పంపిణీపై ఈనెల 19న గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వు సంఖ్య 2666 జారీ చేసింది. ఈ పథకంలో భాగంగా రూ.230కిపైగా విలువ చేసే నాణ్యమైన చేనేత చీరెను అందజేయనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.


చేనేత చీరెలు

18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు...

తెల్లరేషన్ కార్డు కలిగిన ఆగస్టు నెల 1నాటికి 18 ఏళ్లు పూర్తయిన ప్రతీ మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నారు. జిల్లాలో బతుకమ్మ చీరెలను నిల్వ చేసేందుకు మహబూబాబాద్, తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్ గోదాంలను జిల్లా అధికారులు కేటాయించారు. జిల్లాలోని 16 మండలాల్లో ఆహార భద్రత కార్డులు 2,16,992, అంత్యోదయ 14,686, అన్నపూర్ణ కార్డులు 2 వెరసి 2,31,680 కార్డులున్నాయి. వీటిలో ఆహారభద్రత కార్డుల్లో 6,62,404 మంది లబ్ధిదారులుండగా అంత్యోదయలో 40,101, అన్నపూర్ణకార్డుల్లో 5గురు వెరసి 7,02,510 లబ్ధిదారులున్నారు. వీరిలో 18 ఏళ్లకుపైబడిన మహిళలు జిల్లాలో 2,69,513 మంది అర్హులుగా ఉన్నట్లు జిల్లా అధికారులు గుర్తించారు. ఈమేరకు వచ్చేనెల మొదటి వారంలో చీరెలను సిరిసిల్ల, ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోని మహబూబాబాద్, తొర్రూరు గోదాంలకు చేరుస్తారు. అక్కడి నుంచి మండల స్థాయి నోడల్ అధికారి అయిన తహసీల్దార్ నేతృత్వంలో ఆయా మండలాల రేషన్ షాపులకు రవాణా చేయనున్నారు. ఈ వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్, డీఆర్‌డీవోలు పర్యవేక్షిస్తారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామ మహిళా సంఘాల ప్రతినిధులు, రేషన్ డీలర్ల సమక్షంలో అందజేస్తారు. పట్టణాల్లో వార్డు బిల్ కలెక్టర్, మహిళా సంఘాల ప్రతినిధులు, డీలర్ల సమక్షంలో పంపిణీ చేయనున్నారు. వచ్చేనెల 18 నుంచి 20 తేదీల్లో ఈ చీరెలను మహిళలకు అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

గుర్తింపు కార్డు తప్పనిసరి...

బతుకమ్మ చీరెను తీసుకునే మహిళలు తప్పనిసరిగా తమ వ్యక్తిగత గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది. జిల్లాలోని 553 రేషన్‌షాపుల్లో 2,69,513 మంది మహిళలకు ఈ చీరెలను అందజేయనున్నారు. ఇందుకోసం ఆధార్‌కార్డు, టెన్త్‌మెమో, ఓటరు గుర్తింపు కార్డు, మహిళ ఫొటోతో కూడిన ఇతర గుర్తింపుకార్డుల్లో ఏదో ఒకటి చౌకధరల దుకాణ డీలరుకు చూపించి చీరెను తీసుకునే వీలు కల్పిస్తున్నారు. ఒకవేళ మహిళ రేషన్‌షాపునకు రాలేకపోతే ఆమె భర్త, తల్లి, తండ్రి ఎవరో ఒకరు గుర్తింపుకార్డును చూపి చీరెను తీసుకువెళ్లే వీలుంది. కుల, మతాలకతీతంగా ఒక రేషన్ కార్డులో ఎంత మంది మహిళలు 18 ఏళ్లకుపైబడి ఉన్నా అందరికి ఈ చీరెలను అందజేయనున్నారు. వచ్చేనెల మొదటి వారంలో గోదాంలకు చీరెలను చేరి అక్కడి నుంచి నిర్ణయించిన 18, 19, 20 తేదీల్లో పంపిణీ చేసేందుకు ప్రణాళికను రూపొందించారు. ఆయా గ్రామాల్లో పంపిణీకి ఒకరోజు ముందే దండోరా వేయించాలని జిల్లా అధికారులకు ఆదేశాలందాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని వేడుకలా చేసి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలున్నాయి. ఏదేమైనా ఈ సారి బతుకమ్మ, దసరా పండుగలకు ప్రభుత్వం అందించే చీరెలతో నిరుపేద మహిళల్లో పండుగ సంతోషం మరింత రెట్టింపయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

చీరల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి

హరితహారంలో జిల్లా 20వ స్థానం : కలెక్టర్ ప్రీతిమీనా



మహబూబాబాద్ టౌన్: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లాలో 18 సంవత్సరాలు నిండి ఆహార భద్రత కల్గిన మహిళలందరికి చీరలను పంపిణీ చేయడానికి పక్కా కార్యచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం బతుకమ్మచీరలు, హరితహారం, ఓడీఎఫ్‌పై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన 2,69,513 మంది మహిళలకు 533 రేషన్ షాపుల పరిధిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు రూట్ మ్యాప్ తయారు చేయాలని చెప్పారు. సెప్టెంబర్ 15 నాటికి మహబూబాబాద్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లలో చీరలను నిల్వ ఉంచడం జరుగుతుందని, జిల్లాలోని మునిసిపాలిటీల్లో వార్డుల వారిగా, గ్రామాల్లో పంచాయతీల వారీగా చీరలను పంపిణీ చేయాలన్నారు. ప్రతీ మండలానికి తహీసీల్దార్ నోడల్ అధికారిగా వ్యవహరించి వీఆర్వో, వీఆర్యే, పంచాయతీ సెక్రటరీ, ఐకేపీ, ఉపాధిహామి సిబ్బందిని రేషన్ షాపుల వారిగా పంపిణీ చేసేందుకు ఎంపిక చేస్తారని చెప్పారు. సెప్టెంబర్ 18, 19 తేదీల్లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పంపిణీ చేయాలని అన్నారు. లబ్ధిదారుల నుంచి గుర్తింపు కార్డు జిరాక్స్ ప్రతిని తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు లేని పక్షంలో కుటుంబసభ్యులకు ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో చీరలను అందించే తేదీని,సమయాన్ని ప్రకటించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. వికలాంగులకు,వృద్ధులకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేయాలన్నారు.

హరితహారంలో 20వ స్థానం..

రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో మొక్కలు నాటడంలో 20వ స్థానంలో ఉండడంతో జిల్లా అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలోగా 75 శాతంకు చేరుకునేలా చిత్తశుద్ధితో పనిచేసి జియోట్యాగింగ్‌ను కూడా వేగవంతం చేయాలన్నారు. డోర్నకల్, గూడూరు, నర్సింహులపేట, నెల్లికుదురు, తొర్రూరు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. గూడూరు, కొత్తగూడ మండలాల్లో అటవీ భూములను గుర్తించి గ్రేస్ కంపానెట్ కింద మొక్కలు నాటాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. మిషన్ భగీరథ పనుల్లో ఓహెచ్‌ఎస్ ఆర్ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జేసీ దామోదర్‌రెడ్డి, డీఆర్వో డాక్టర్ రాంబాబు, డీఎఫ్‌వో కిష్టగౌడ్, డీఆర్‌డీవో వైవి. గణేష్, ఆర్డీవో భాస్కర్‌రావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

దళిత, గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

కమీషన్ల కోసం మిషనభగీరథ పథకం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి

మహబూబాబాద్‌టౌన్ : దళిత, గిరిజనుల అభ్యున్నతికి పాటు పడింది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో ఎస్టీ సెల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బానోత్ ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం కాంగ్రెస్ గిరిజన విభాగం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భరత్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. దళిత, గిరిజనుల నివాస ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చి వారి కోసం ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. ప్రస్తుత పాలకులు సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తూ వారి అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారు. ప్రజలకుపయోగపడే పథకాలను ప్రవేశపెట్టకుండా కమీషన్లు వచ్చే మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. మిషన్ భగీరథకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. అన్ని హంగులున్న సచివాలయాన్ని సైతం కూల్చి నూతన భవనాన్ని నిర్మించేందుకు పాటు పడుతున్నారు అంటే కమీషన్ల కోసం కాకుంటే ఇంకేందుకని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కరించని సీఎం కేసీఆర్‌కు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.


మహబూబాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా చిమ్నానాయక్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి

ఎస్టీ సెల్ నాలుగు మండలాల అధ్యక్షుల నియామకం..

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని నాలుగు మండలాల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులను జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ప్రకటించారు. మహబూబాబాద్ మండల అధ్యక్షుడిగా బానోత్ చిమ్నానాయక్, డోర్నకల్‌కు బానోత్ కోబల్ నాయక్, గార్లకు మాలోతు బిక్కునాయక్, బయ్యారం మండల అధ్యక్షుడిగా అజ్మీర రమేష్‌నాయక్‌లను నియమించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం మల్యాల నుంచి 60 మంది టీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర, జడ్పీ ఫ్లోర్ లీడర్ మూలగుండ్ల వెంకన్న, అర్బన్ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పల వంశీకుమార్, గుగులోతు దస్రూనాయక్, హెచ్. వెంకటేశ్వర్లు, జర్పుల భీముడు నాయక్, కిషన్‌నాయక్, లాలావత్ లలిత, రాధకృష్ణ, బిక్నానాయక్ పాల్గొన్నారు.

జిల్లాలో పోలీస్‌ల నాకాబందీ

166 వాహనాల తనిఖీ, కంటైనర్ స్వాధీనం


మహబూబాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 18 పోలీస్‌స్టేషన్ల పరిధిలో మంగళవారం నాకాబంధీ నిర్వహించినట్లు ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించుకునే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి అవాంతరాలు జరుగకుండా పోలీసులు ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు నాకాబందీ నిర్వహించారని చెప్పారు. అంతేకాకుండా అసాంఘీక కార్యకలాపాలను అదుపు చేసేందుకు చర్యల్లో ఈ తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు. మహబూబాబాద్ పట్టణంలో డీఎస్పీ రాజమహేంద్రనాయక్ ఆద్వర్యంలో టౌన్ సీఐ జబ్బార్, ఎస్సైలు తిరుపతి, కమలాకర్, ట్రాఫిక్ ఎస్సై అంబటి రవీందర్ తొర్రూరు రోడ్, ఇల్లందు రోడ్, నర్సంపేట రోడ్, పత్తిపాక రోడ్‌లలో నాకాబందీ నిర్వహించారని తెలిపారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 9 వాహనాలతో పాటు పాడేరు నుంచి సంగారెడ్డికి పశువులను తరలిస్తున్న కంటైనర్‌ను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. జిల్లాలోని బయ్యారం పోలీస్‌స్టేషన్ ఎదుట ఏజెన్సీ ఆధ్వర్యంలో 50 వాహనాలను తనిఖీ చేశారు. గార్ల ఎస్సై ఆద్వర్యంలో మర్రిగూడ క్రాస్ రోడ్‌లో 32 వాహనాలను తనిఖీ చేశారు. డోర్నకల్ సీఐ రాజయ్య ఆధ్వర్యంలో 75 వాహనాలను తనిఖీ చేశారని చెప్పారు. కేసముద్రం, దంతాలపల్లి, కురవి, సీరోల్, మరిపెడలో వాహనాలను తనిఖీలు చేపట్టారని తెలిపారు. ఇకపై వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరిగేంతవరకు ఈ తనిఖీలు ఉంటాయని పేర్కొన్నారు.


మహబూబాబాద్ శివారు ఫాతిమా స్కూల్ వద్ద నాకాబంది నిర్వహిస్తున్న టౌన్ సీఐ జబ్బార్

యాకయ్య హత్యకేసులో ఇద్దరి అరెస్టు

- ఐదు బుల్లెట్లు, మ్యాగ్జిన్ స్వాధీనం
- సంఘ విద్రోహులకు స్థానం లేదు : ఎస్పీ కోటిరెడ్డి


నిందితుల వద్ద లభ్యమైన వస్తువులు

తొర్రూరు: పాత కక్షలతో తండా ఉపేంద్ర దంతాలపల్లి మండలం రేపోణి గ్రామానికి చెందిన మృతుడు కొంపెల్లి యాకయ్య(35)ను హత మార్చాలని నిర్ణయించుకున్నట్లు ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. ప థకం ప్రకారం జూన్ 28న కాపుకాచి దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో బెల్లం పాపు వద్దకు వచ్చిన యాకయ్యను తుపాకీతో హతమార్చడం జరిగిందన్నారు. ఇప్పటికే హత్యకేసులో ప్రమేయం ఉ న్న ఆరుగురు నిందితులను 4-8-2017న అరెస్టు చేసినట్లు తెలిపారు. హత్యకేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు తుపాకీతో కాల్చిన వ్యక్తి బయ్యారం మండల కేంద్రానికి చెందిన రావుల శ్రీను అలియాస్ జగదీష్, అలియాస్ జగన్‌ను మండలంలోని నాంచారి మడూరు వద్ద అదుపులోకి తీసుకున్నామని, అతనికి సహకరించిన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన బత్తుల ప్రకాశ్ అలియాస్ ప్రదీప్‌లను మంగళవారం వేర్వేరుగా అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఐదు తుపాకీ బుల్లెట్లు, మ్యాగ్జిన్ స్వాధీనం చేసుకొని నిందితు లను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వీరిద్దరికి గతంలో నేరచరిత్ర ఉందన్నారు. రావుల శ్రీను ప్రజాప్రతిఘటన, న్యూడెమోక్ర సీ దళాలల్లో పని చేసినట్లు తెలిపారు. ఆ సమయంలో రాజమండ్రికి చెందిన జయరాజ్ అలియాస్ చంటితో పరిచయం ఏర్పడిందన్నారు. బ య్యారం గ్రామానికి చెందిన చీమల వీరభద్రం అలియాస్ రాజు న్యూ డెమోక్రసీ దళసభ్యుడుగా కొనసాగుతున్నాడని ఆయన ద్వారా తుపా కీని పొంది రాజమండ్రిలోని జయరాజ్ అలియాస్ చంటి ద్వారా మరి కొన్ని బుల్లెట్లు సమకూర్చుకొని హత్యనుకొనసాగించినట్లు తెలిపారు.

డబ్బు సంపాదించాలని అక్రమ మార్గంలో ప్రయాణం

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని రావుల శ్రీను, బత్తుల ప్రకాశ్ పథకం పన్నారని రూ.వందకోట్లు సంపాదించాలని మావోయిస్టు పార్టీ పేరుతో లెటర్ ప్యాడ్స్ సమకూర్చుకోవడంతో పాటు తుపాకీతో చందాలు వసూలు చేయాలనుకున్నారని హత్యలు చేసి నక్సలైట్లు ఉన్నట్లుగా చిత్రీకరించి కాంట్రాక్టర్ల ద్వారా డబ్బులు వసూలు చేయడా నకి పన్నాగం పన్నినట్లు తెలిపారు. వీరికి ముంబాయికి చెందిన దిగం బర కాంబ్లె సహకరించినట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా సంఘ విద్రోహ శక్తులకు స్థానం లేదన్నారు. ఈ సమావేశంలో సీఐ చేరాలు, ఎస్సై రమణమూ ర్తి,వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి


మృతి చెందిన వెంకటేశ్వర్లు

తొర్రూరు: పట్టణ కేంద్రంలో సోమవారం రాత్రి బైక్ వేగంగా ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు తొర్రూరు ఎస్సై డి.రమణమూర్తి మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మాచర్ల వెంకటేశ్వర్లు (56) సోమవారం తొర్రూరులోని బంధువుల ఇంటికి వచ్చాడు. పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు దాటుతుండగా వరంగల్ వైపు వేగంగా వచ్చిన బైక్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించగా మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య చిట్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ అదృశ్యం పై కేసు నమోదు

తొర్రూరు: పట్టణకేంద్రానికి చెందిన మహిళ మట్టసింధు అదృశ్యం పై ఆమె భర్త అశోక్ రెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.రమణమూర్తి తెలిపారు.

ఎస్సై కథనం ప్రకారం.. ఈ నెల23న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


మట్టసింధు(ఫైల్)

అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు : ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : జిల్లాలో ఎలాంటి అక్రమ వ్యాపారాలు చేసిన కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి హెచ్చరిం చారు. టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారాలు చేసి పట్టుబడిన 97మంది పాతనేరస్తులకు ఏర్పాటు చేసిన అవగా హన సదస్సులో ఆయన మాట్లాడుతూ పేదలకు రాష్ట్రప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యాన్ని అక్రమంగా తరలించడం నేర మన్నారు. గతంలో ఒక్కొక్కరిపై ఎన్ని కేసులు ఉన్నాయో ఆరాతీశారు. పద్దతులను మార్చుకోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీచుట్టుపక్కల ప్రదేశాల్లో అక్రమ వ్యాపారాలు చేస్తే వాట్సాప్ నెంబర్ 79 01142009కుసమాచారం అందించాలని సూ చిం చారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజమహేంద్రనాయక్, సీఐజబ్బార్,డీసీ ఆర్బీ ఎస్సై యాసిన్,ఎస్సైలు తిరుపతి, కమలాకర్ పాల్గొన్నారు.

కేసముద్రంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు


బ్యాగులను తనిఖీ చేస్తున్న బాంబుస్క్వాడ్ బృందం

కేసముద్రం : మండల కేంద్రంలో మంగళవారం మహబూబాబాద్ బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టింది. రైల్వేస్టేషన్, అంబేద్కర్ సెంటర్, జన సంచారం అధికంగా ఉన్నచోట్లలో తనిఖీలు చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన బ్యాగులను, సూట్‌కేసులను బాంబులను గుర్తించే మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేశారు. ఎస్పీ ఆదేశాలతో తనిఖీలు చేపడుతున్నట్లు ఏఎస్సై ఎస్.వెంకటయ్య తెలిపారు. కార్యక్రమంలో బాంబ్ స్క్వాడ్ బాధ్యులు నరేష్, యాకయ్య, అశోక్ పాల్గొన్నారు.

ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్‌లో కొండపల్లి కేశవరావు



మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి : ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్‌లో తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లాకు చెందిన న్యాయవాది కొండపల్లి కేశవరావుకు ఉపాధ్యక్ష పదవి లభించింది. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఆదివారం జరిగిన ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సమావేశంలో 2017 నుంచి 2020 వరకు కొనసాగే కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అందులో కొండపల్లి కేశవరావును ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్‌కు చెందిన ఆయన గత 33 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో కొనసాగుతూ.. బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం సంఘం ద్వారా పాటుపడుతున్నారు. మంగళవారం మహబూబాబాద్‌కు చేరుకున్న ఆయనను బ్రాహ్మణ సామాజిక వర్గం పెద్దలు అభినందించారు. బ్రాహ్మణుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

పీడీఎస్ బియ్యం నిందితుల అరెస్టు

గూడూరు : గూడూరు మండలం బొద్దుగొండ శివారు మల్లన్న గూడెం గ్రామ శివారులో సోమవారం అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు సీఐ బి.రమేష్, ఎస్సై రామారావులు తెలిపారు. గూడూరు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

గూడూరు మండలం మట్టెవాడ గ్రామానికి చెందిన ఖలీల్ పాషా, డ్రైవర్ రాములులను మల్లన్నగూడెం ప్రాంతంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు సమక్షంలో పట్టుకొని డీసీఎంలో (టీఎస్ 12 యుఏ 1120) తరలిస్తున్న 160 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితులు అప్పరాజ్ పల్లి గ్రామానికి చెందిన వేముల ఉపేందర్, డీసీఎం యజమాని పూజారి సంపత్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. పీడీఎస్ బియ్యం రవాణా విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ రాము, రాజు, శ్రీను పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి ఒకరి మృతి

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో ఓ దినపత్రిక కార్యాలయంలో అసిస్టెంట్ సర్క్యూలేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పీసు వెంకన్న(35) మంగళవారం జనగామ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడి దుర్మరణం చెందాడు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారంనకు చెందిన వెంకన్న కొన్నాళ్లు జనగామ ఏసీవోగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. జనగామకు వచ్చిన వెంకన్న గుర్తు తెలియని రైలులో వరంగల్ వైపు వెళ్తూ ప్రమాదావశాత్తు జారిపడ్డాడు. రైల్వే పోలీసులు మృత దేహాన్ని రాత్రి గుర్తించి పోస్టుమార్టం కోసం తరలించారు.

పశువులను వధశాలకు తరలిస్తున్నారని ఫిర్యాదు

కురవి : ఒకే చోట 100కుపైగా పశువుల గుంపును ఉంచడం వివాదాస్పదంగా మారింది. పశువులను వధశాలకు తరలిస్తున్నారనే అనుమానాలు రేకెత్తాయి. ఈ సంఘటన కురవి శివారు లచ్చిరాం తండాలో మంగళవారం జరిగింది. వధశాలకు తరలించేందుకు వ్యాపారులు లింగ్యా తండాలో దాచి ఉంచారని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటిమహేష్,నాయకులు భద్రసేనాగౌడ్, శ్రీరామోజు నాగరాజు మంగళవారం రాత్రి కురవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పశువుల్లో ఎక్కువగా ఆవులు, లేగ దూడలున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.పోలీసులు అడ్డుకోవాలని కోరారు. పూర్తి స్థాయి విచారణ జరుపుతామని ఎస్సై తెలిపారు.

ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

దంతాలపల్లి: వేర్వేరు రోడ్డు ప్రమాద ఘటనల్లో మంగళవారం తొర్రూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఇద్దరికి ఏడాది జైలు శిక్షను విధించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. 2011 సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా పాల్వంచ జగ్గితండాకు చెందిన కేలోత్ కిషన్, మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన గుండగాని సురేందర్‌కు ఏడాది జైలు శిక్ష విధించిందన్నారు.

బీవీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా హత్తిరాంనాయక్



మహబూబాబాద్ ఎడ్యుకేషన్: బంజార విద్యార్థి సేవా సంఘం (బీవీఎస్ఎస్) జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ హత్తిరాం నాయక్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ సుందర్‌నాయక్ తెలిపారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో హత్తిరాంను జిల్లా అధ్యక్షుడిగా నియమించటం జరిగిందన్నారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడినా నియమించిన రాష్ట్ర నాయకులకు హత్తిరాం కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం



గూడూరులో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ మోతీలాల్

గూడూరు: గూడూరులో మంగళవారం మండల అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. హాకీ మాంత్రీకుడు ధ్యాన్‌చంద్ 112వ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గూడూరు బస్టాండ్ ప్రాంతంలో సర్పంచ్ వాంకుడోత్ చందూలాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రీడాకారులకు, ఇతరులకు పంపిణీ చేశారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పలువురు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు శివకుమార్, నిర్మల, శ్రీలత, దేవీలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవం తెలుగు బాషదినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకుడు బారు మణిప్రసాద్‌ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కంది కొండ బాబును విద్యార్థులు, అధ్యాపక బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరస్వామి, గజ్జెల రమేష్, సీతారామరాజు, మర్రి రమేష్, కవిరాజ్, బొమ్మరాతి అశోక్, ప్రకాష్, రఘురాం, దేశెట్టి యాకన్న, సతీష్, సమీనా, మహేందర్, దార్ల భస్కర్, పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి



మహబూబాబాద్‌లో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మైలా చంద్రమౌళి



మహబూబాబాద్ క్రికెట్ క్రీడాకారులకు క్రీడా కిట్టును అందిస్తున్న డోలి సారయ్య

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మానుకోటలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్‌స్టేడియంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ)అనుబంధ మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణానికి చెందిన డోలి సారయ్య రూ.30 వేల విలువగల క్రికెట్ కిట్, పారెపల్లి వెంకటేశ్వర్లు రూ.5 వేల విలువైన క్రికెట్ సామగ్రిని క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో పల్లా రాంచంద్రారెడ్డి, దేశబోయిన శ్రీనివాస్, క్రికెట్ ఇన్‌చార్జి సయ్యద్ జకీర్ హుస్సెన్ కోచ్ శరత్‌యాదవ్, శ్రీపాల్, దేవేందర్‌పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను నిర్వహించారు. డీఎఫ్‌వో కిష్టగౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధ్యాన్‌చంద్ జయంతి కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారిణి నాగమణి, మైలాచంద్రమౌళి, శివ, సింధువర్మ, రామకృష్ణ, నాగిరెడ్డి, రాజకుమారి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని వైస్ ప్రిన్సిపల్ గణపతి, సీనియర్ క్రీడాకారుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి. పోశయ్య, ఘనపురపు అంజయ్య, డాక్టర్ రాంబాబు. సుధాకర్, సీతారాం, అనిల్ కుమార్, విష్ణుకుమార్,రవి, బొడ్డుపల్లి ఉపేంద్రం, చ్తినూరి మల్లెష్, సుధాకర్, యుగేంధర్, రామకృష్ణ, శివరాజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ముల్లంగి ప్రతాప్రెడ్డి, వెన్నం సత్యనారాయణరెడ్డి, అహ్మద్‌ఖాన్, వి.శ్రీనివాస్, ఉమామహేశ్వర్‌రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

'సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలి'



తహసీల్దార్‌కు వీనతి పత్రం అందజేస్తున్న వీసీవోలు

నెల్లికుదురు: సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ గ్రామాల వీసీవోలు మంగళవారం తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇందిర, హెచ్.అశోక్ మాట్లాడుతూ గౌరవ వేతనం రూ.18 వేలు చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సాక్షరభారత్ వీసీవోలు రామతార, లచ్చిరాం, మమత, అనిత, మాదవి ,అనిత, రజిత, మంజుల, లలిత పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నేత సుధాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ టౌన్: హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీఆర్ఎస్ నేత సుధాకర్‌ను మంగళవారం ఎమ్మెల్యే బానోత్‌శంకర్‌నాయక్ పరామర్శించారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని కేసముద్రం మండలం ధన్నసిరి గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ అనారోగ్యానికి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మానుకోట మండల ప్రధాన కార్యదర్శి చిట్టోజు రవీంద్రాచారి ఉన్నారు.

కూలీ రేట్లు పెంచాలి

చాంబర్‌ఆఫ్ కామర్స్‌కు సమ్మె నోటీసు

కేసముద్రం : కేసముద్రంలోని మిల్లులు, ట్రెడింగ్ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, ఏఐసీటీయూ, ఇఫ్టూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు సమ్మె నోటీసు పంపించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతీ రెండేళ్లకొకసారి కూలీ రేట్లు పెంచాలని గతంలో ఒప్పందం చేసుకున్నాయని గుర్తు చేశారు. రెండేళ్ల గడువు ఈనెల 31తో ముగుస్తున్నందున ప్రస్తుతం ఉన్న రేట్లపై 60శాతం పెంచాలని కోరినప్పటికీ యాజమాన్యం నుంచి స్పందన కరువైందన్నారు. వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో వచ్చే నెల 4 నుంచి సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శివ్వారపు శ్రీధర్, వెంకన్న, భాస్కర్, వెంకటయ్య, ఆంధ్రయ్య, సారంగం, పాపారావు, సమ్మయ్య, బాబు, యాకూబ్ పాల్గొన్నారు.



పోస్టర్ అవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

'సామూహిక సెలవును విజయవంతం చేయాలి'

నెల్లికుదురు : సెప్టెంబర్ 1న ఉద్యోగుల సామూహిక సెలవును విజయంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల అధ్యక్షులు ఎర్రవెంకన్న, ఎస్ ఉప్పలయ్య మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్, ఖలీల్ హమ్మద్, మహేష్, సంపత్‌రెడ్డి, కుమారస్వామి, ఆశయ్య, యాకస్వామి, కుమార్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

టీజేవైఎఫ్ మండల కన్వీనర్‌గా సాయిచరణ్



కేసముద్రం : తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య కేసముద్రం మండల కన్వీనర్‌గా అమినాపురానికి చెందిన సొంటివాల్ సాయిచరణ్‌ను నియమించినట్లు జిల్లా కన్వీనర్ గంధసిరి వేణు ప్రకటించారు. ఈ సందర్భంగా సాయిచరణ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కోకన్వీనర్ అమన్ గోయల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నేతాజి

కేసముద్రం : కేసముద్రం మండలం అమినాపురం యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడిగా లింగాల నేతాజిని నియమిస్తున్నట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రకటిం చిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూనాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పుల వంశీకుమార్ మంగళవారం తెలి పారు. ఉపాధ్యక్షుడిగా కొనకటి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా కుక్కమూడి సురేష్, కార్యదర్శిగా వాంకుడోత్ సురేందర్, సహాయ కార్యదర్శిగా షేక్ సుబాని, కోశాధికారిగా పులి పాక ప్రణయ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంబటి మహేందర్‌రెడ్డి, పోకల శ్రీను, జన్ను కట్టయ్య, మందుల కృష్ణమూర్తి, బాన్య తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేశారు..పనులు మరిచారు

నిత్యం ఇక్కట్లకు గురవుతున్న తండావాసులు



అధ్వానంగా తయారైన కలకత్తాతండా రోడ్డు (ఇన్‌సెట్)శిలాఫలకం

గూడూరు: గూడూరు శివారు కలకత్తా గిరిజన తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఐటీడీఏ నిధులు రూ.75 వేలు కేటాయించగా ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మే 14న రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. నాటి నుంచి నేటి వరకు కేవలం రోడ్డుకు ఇరువైపుల ఉన్న మట్టిని తోడి రోడ్డుపై వేయడం మినహా ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో తండావాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ తండా నుంచి నిత్యం గూడూరులో చదువుకోవడానికి చాలామంది విద్యార్థులు వస్తుంటారని, రోడ్డు అధ్వానంగా తయారై ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

బీవీఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడిగా హత్తిరాంనాయక్



మహబూబాబాద్ ఎడ్యుకేషన్: బంజార విద్యార్థి సేవా సంఘం (బీవీఎస్ఎస్) జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ హత్తిరాం నాయక్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ సుందర్‌నాయక్ తెలిపారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో హత్తిరాంను జిల్లా అధ్యక్షుడిగా నియమించటం జరిగిందన్నారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడినా నియమించిన రాష్ట్ర నాయకులకు హత్తిరాం కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం



గూడూరులో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ మోతీలాల్

గూడూరు: గూడూరులో మంగళవారం మండల అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. హాకీ మాంత్రీకుడు ధ్యాన్‌చంద్ 112వ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గూడూరు బస్టాండ్ ప్రాంతంలో సర్పంచ్ వాంకుడోత్ చందూలాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రీడాకారులకు, ఇతరులకు పంపిణీ చేశారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పలువురు ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు శివకుమార్, నిర్మల, శ్రీలత, దేవీలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవం తెలుగు బాషదినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకుడు బారు మణిప్రసాద్‌ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కంది కొండ బాబును విద్యార్థులు, అధ్యాపక బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరస్వామి, గజ్జెల రమేష్, సీతారామరాజు, మర్రి రమేష్, కవిరాజ్, బొమ్మరాతి అశోక్, ప్రకాష్, రఘురాం, దేశెట్టి యాకన్న, సతీష్, సమీనా, మహేందర్, దార్ల భస్కర్, పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి



మహబూబాబాద్‌లో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మైలా చంద్రమౌళి

పల్లెలను అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు



రోడ్డు నిర్మాణ శంకుస్థాపన పలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు : పల్లెలను అభివృద్ధి పథంలో నిలుపడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని నాంచారి మడూరు, వెలికట్ట గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కొనసాగించారు. తొలుత ప్రతి గ్రామంలో జానపద కళాకారులు, బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లు, కోలాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాంచారి మడూరు గ్రామంలో మిషన్ కాకతీయ ద్వారా రూ.57.71లక్షలతో ఊర చెరువు అభివృద్ధి, మిషన్ భగీరథ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పైపులైన్ల కోసం రూ.95.65లక్షలు, ఈజీఎస్ ద్వారా రోడ్ల నిర్మాణం కోసం 15.82లక్షలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, పంచాయతీ కార్యాలయ నిర్మాణం, పాఠశాలకు బెంచీల మంజూరు, అదనపు తరగతి గదులు మొత్తంగా రూ.15.45కోట్లతో చేపట్టిన పనులను ప్రారంభించారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రూ.76లక్షలతో కమ్యూనిటి హాల్‌ల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వెలికట్ట గ్రామంలో రూ.77.5లక్షలతో మిషన్‌కాకతీయ పనుల నిర్వహణ, మిషన్ భగీరథ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులో పైపులైన్ నిర్మాణం కోసం రూ.2.2కోట్లు, ఈజీఎస్‌లో రూ.17.75లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.29.05లక్షలతో పాఠశాల ప్రహరి గోడల నిర్మాణం, వస్తువులను సమకూర్చడంతో పాటు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ.88లక్షలతో కమ్యూనిటి భవనాల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు.

టీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

గత కాంగ్రెస్ పాలనలో గ్రామాలను పూర్తిగా విస్మరించారని ఎమ్మెల్యే ఎర్రబెల్లి అన్నారు. నేడు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి స్మశాన వాటికల నిర్మాణం, కుల వృత్తుల రక్షణ కోసం సబ్సీడీపై నిధులు అందజేత, పేదలను ఆదుకోవడానికి రూపాయికి కిలో బియ్యం, వృద్ధాప్య పింఛన్లు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయానికి తొమ్మింది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించడం జరుగుతుందన్నారు. కొన్ని పార్టీలకు చెందిన వారు అభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్రలుపన్నడం తగదన్నారు. ప్రజలే వారికి గుణపాఠం చెప్తారన్నారు. ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు జి.మల్లమ్మ, బందు శ్రీనివాస్, ఎంపీపీ కర్నె సోమయ్య, ఆర్‌డీవో కృష్ణవేణి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ యాకూబ్, పీఏసీఎస్ సభ్యుడు కుమారస్వామి, పీఆర్‌ఏఈ యుగేందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.సీతారాములు, నాయకులు పొనుగొటి సోమేశ్వర్‌రావు, నట్వర్, బిందు శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, దీకొండ ఎల్లయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలి'



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వీసీవోలు

నెల్లికుదురు: సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ గ్రామాల వీసీవోలు మంగళవారం తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇందిర, హెచ్.అశోక్ మాట్లాడుతూ గౌరవ వేతనం రూ.18 వేలు చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సాక్షరభారత్ వీసీవోలు రామతార, లచ్చిరాం, మమత, అనిత, మాదవి ,అనిత, రజిత, మంజుల, లలిత పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నేత సుధాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ టౌన్: హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీఆర్ఎస్ నేత సుధాకర్‌ను మంగళవారం ఎమ్మెల్యే బానోత్‌శంకర్‌నాయక్ పరామర్శించారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని కేసముద్రం మండలం ధన్నసిరి గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ అనారోగ్యానికి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మానుకోట మండల ప్రధాన కార్యదర్శి చిట్టోజు రవీంద్రాచారి ఉన్నారు.

చెట్లను కాపాడాలి

మరిపెడ: చెట్లను రక్షించినట్లయితే అవి మనల్ని కాపాడుతాయని సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని బాల్ని ధర్మారం గ్రామంలో 1500 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై లావుడ్యా నరేష్, సర్పంచ్ కుందూరు సుకన్యవెంకటరెడ్డి పాల్గొన్నారు.

కూలీ రేట్లు పెంచాలి

కేసముద్రం : కేసముద్రంలోని మిల్లులు, ట్రెడింగ్ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, ఏఐసీటీయూ, ఇఫ్టూ సంఘా ల ఆధ్వర్యంలో మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు సమ్మె నోటీసు పం పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతీ రెండేళ్లకొక సారి కూలీ రేట్లు పెంచాలని గతంలో ఒప్పందం చేసుకున్నాయని గుర్తు చేశారు. రెం డేళ్ల గడువు ఈనెల 31తో ముగుస్తున్నందు న ప్రస్తుతం ఉన్న రేట్లపై 60శాతం పెంచా లని కోరినప్పటికీ యాజమాన్యం నుంచి స్పందన కరువైందన్నారు. వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో వచ్చే నెల 4 నుంచి సమ్మె చేపట్ట నున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ పింఛన్ మంజూరుకు చర్యలు

దంతాలపల్లి: అర్హులైనవారందరికీ ఆసరా పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఏపీడీ పి.సుబ్బరావు అన్నారు. మంగళవారం మండలంలోని కుమ్మరికుంట్ల, ఆగపేట, శివారు తూర్పు తండా, మేగ్యతండా, దుబ్బతండాలో పింఛన్ల దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిరబోయిన శ్రీనివాస్, రామస్వామి, పాషా తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

దంతాలపల్లి: మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన దారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

నర్సింహులపేట: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని మారుతినగర్‌లో మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సట్ల భిక్షం సహకారంతో 500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, సందీప్, సతీష్, యాకయ్య, కుమార్, సురేష్ పాల్గొన్నారు.

జాగృతి జిల్లాకో కన్వీనర్‌గా బొజ్జ సుధాకర్

చిన్నగూడూరు: జాగృతి యువజన సమాఖ్య జిల్లా కోకన్వీనర్‌గా జయ్యారం గ్రామానికి చెందిన బొజ్జ సుధాకర్‌ను నియమించినట్లు ఆసంఘం జిల్లా కన్వీనర్ జి. వేణు మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు.

వీవోఏల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాధవి



మరిపెడ: మండలంలోని చిల్లంచర్ల గ్రామానికి చెందిన మారిపెల్లి మాధవిని వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు టీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబుయాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

మరిపెడ: హైదరాబాద్ బషీర్‌బాగ్ అమరవీరుల ఆశయాలను కొ నసాగించాలని సీపీఎం టౌన్ కార్యదర్శి బాణాల రాజన్న పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఆపార్టీ కార్యాలయంలో తాటికొండ అనంతాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడు తూ నాటి టీడీపీ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరుతులకు అనుగుణంగా విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. చార్జీల పెంపును వ్యతిరేకి స్తు బషీర్‌బాగ్‌లో ఉద్యమకారులు ఆందోళన నిర్వహిస్తే ముగ్గురిని పొ ట్టన పెట్టుకున్నారని విమర్శించారు. సమావేశంలో పుల్లూరి దేవయ్య, బచ్చు వెంకన్న, భరత్, పద్మ, ఉప్పమ్మ, బక్కమ్మ, కృష్ణయ్య పాల్గొన్నారు.

గిరిజన యూనివర్సిటీ మానుకోటలోనే నెలకొల్పాలి

చిన్నగూడూరు: మానుకోటలో గిరిజన యూనివర్సిటీని నెలకొల్పాలని సేవాలాల్ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు భాస్కర్ కోరారు. ఈమేరకు ఉగ్గంపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. టీవీవీ జిల్లా అధ్యక్షుడు చందులాల్ పాల్గొన్నారు.

రైతు సమగ్ర సర్వేకు 2104 దరఖాస్తులు

చిన్నగూడూరు: రాష్ట్ర ప్రభుత్వ రైతు సమగ్ర సర్వే కోసం మండలంలో 2104 దరఖాస్తులు వచ్చినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి అంకుశావలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులయిన రైతులు దరఖాస్తులు వ్యవసాయ శాఖ కార్యలయంలో అందజేయాలన్నారు.

ఘనంగా నాగార్జున జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ టౌన్: సినీ నటుడు అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ సెంటర్‌లో నాగార్జున ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాకుల చరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ నాగార్జున అనేక సందేశాత్మక చిత్రాల్లో నటించి అనేక మంది గుండెల్లో చోటు సంపాదించుకున్నారన్నారు. మున్ముందు మరిన్ని సినిమాల్లో నటించి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి కుమార్, హరికృష్ణ, అల్తాఫ్, బయ్య శ్రీనివాస్, గిద్దెల రమేష్, మాసాల శ్రీనివాస్, వెంకట్, ఉపేంద్రాచారి, యాకయ్య, పెండ్యాల శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

మా తండాకు రోడ్డు సౌకర్యం కల్పించండి

బురద రోడ్డుపై గిరిజనుల నిరసన



బోరుకుంట తండా రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామశివారు బోరు కుంట తండాకు వెళ్లే మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారింది. దీంతో ఆ రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొంది. చేసేది లేక తండాకు చెందిన గిరిజనులు టీడీపీ ఆధ్వర్యంలో బురదరోడ్డుపై మంగళవారం వరినాట్లు వేసి మా తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యదర్శి భూక్య సునిత మాట్లాడుతూ.. ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజనులు నివసించే తండాలకు మాత్రం మౌలిక వసతులు కల్పించడం లేదని వాపోయారు. సరైన రోడ్డు సౌకర్యం లేక తండాకు వెళ్లేందుకు గిరిజనులు పడరాని పాట్లు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు బురదమయంగా మారి అడుగేస్తే అందనంత దూరం జారాల్సి వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు. కార్య క్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్రావు, వెంకన్న, రాందాస్, రాములు, కీమా, విష్ణు, భద్రు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి మండల కన్వీనర్‌గా శేఖర్



మహబూబాబాద్ టౌన్: తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య (టీజేవైఎఫ్) మహబూబాబాద్ మండల కన్వీనర్‌గా మల్యాల గ్రామానికి చెందిన వేల్పుల శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ గంధసిరి వేణు మంగళవారం ప్రకటించారు. శేఖర్ కొంతకాలంగా జాగృతిలో పని చేస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంతో పాటు సంఘ అభివృద్ధికి పాటు పడుతున్నాడు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్(టీసీఏ) ఆధ్వర్యంలో వరంగల్‌లో సెప్టెంబర్ 2నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి అండర్-23 క్రికెట్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు టీసీఏ అనుబంధ మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా రాంచంద్రారెడ్డి మంగళవారం తెలిపారు. జట్టు కెప్టెన్‌గా కేసముద్రంకు చెందిన ఎం. చైతన్య, సభ్యులుగా ఎమ్డీ. ఇబ్రహీం, డోలి శివసాగర్, ప్రదీప్‌రెడ్డి, బాబురావు, సాయి, యశ్వంత్, భద్రు, ప్రణయ్, అన్వేష్, భగత్, వెంకటేష్, జెమిని, బాబు, ప్రవీణ్ ఎంపికయ్యారని చెప్పారు.

800ల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

నెల్లికుదురు: అక్రమంగా తరలిస్తున్న 800 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోదరి రాజ్‌కుమార్ తెలిపారు. నెల్లికుదురు మండల కేంద్రంలో మంగళవారం వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో మండల కేంద్రానికి చెందిన బోనగరి శ్రీనివాస్ రూ.8వేలు విలువచేసే 800ల గుట్కాప్యాకెట్లను బైక్‌పై తరలిస్తున్న క్రమంలో స్వాధీనం చేసుకొని బైక్‌ను సీజ్ చేసి వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

పాస్టర్స్ ఫెలోషిప్ డివిజన్ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలం అమనగల్ గ్రామంలో మంగళవారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, బిషప్ డాక్టర్ ఎం.ఎడ్వర్డ్, ప్రధాన కార్యదర్శ భూక్య బాలు నాయక్ తెలిపారు. డివిజన్ అధ్యక్షుడిగా దుర్గం సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా శ్యామల వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా ఇశ్రాయేల్, ఉపాధ్యక్షులుగా జాన్‌రాజ్, హత్తిపాల్, మంగిలాల్ నాయక్, సహాయ కార్యదర్శిగా పాల్‌ను ఎన్నుకున్నారు.

బతుకమ్మ చీరల పంపిణీపై సమావేశం

నెల్లికుదురు: బతుకమ్మ పండుగకు మహిళలకు ప్రభుత్వం అందించే చీరలపై వివిధ గ్రామాల రేషన్ డీలర్లకు, వీఆర్‌వోలకు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు పైబడిన మహిళలకు బతుకమ్మ చీరలు అందించాలన్నారు. చీరల పంపిణీ బాద్యత రేషన్‌డీలకు అప్పగించారని, పారదర్శకంగా పంపిణీ చేయాలన్నారు. చీరల పంపిణీలో అవకతవకలు జరుగకుండా నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఖాసీమ్, వివిధ గ్రామాల రేషన్‌డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఐదు మేకలు మృతి

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో మంగళవారం సాయంత్రం కుక్కలుదాడి చేయడంతో కడారి ఉప్పలయ్యకు చెందిన ఐదు మేకలు మృతి చెందాయి. ఉప్పలయ్య తనకున్న 10మేకలను కొట్టంలో ఉంచగా మూడు కుక్కలు దాడి చేయడంతో ఐదు మేకలు మృతి చెందాయని కంటతడి పెడుతూ చెప్పాడు. ఈ దాడిలో 2 గాయపడ్డాయన్నారు. మేకల మృతి చెందంతో రూ.50 వేల నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఎంఐఎంకు భయపడుతున్న సీఎం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సీతయ్య

డోర్నకల్ : ఓటు బ్యాంకు రాజకీయాలకోసం ఎంఐఎంకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు భయపడుతున్నాడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య ఆరోపించారు. డోర్నకల్ జైన్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రజాకార్ల దురక్రామాలకు, అకృత్యాలకు అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలను కలుసుకుని సన్మానించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ తెలంగాణ విమోచన జన చైతన్య యాత్రను చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ యాత్రతో రాష్ట్రం మొత్తం పర్యటిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 2న పర్కాలలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల కుటుంబసభ్యులను కలిసి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి అనంతరం యాత్ర గుడెంపాడు, నర్సంపేట, గూడూరు మీదుగా మానుకోట చేరుకుంటుందన్నారు. బాసాని నాగేశ్వర్‌రావు, కొత్త దాస్, ఉపేందర్, బృందాధర్‌రావు, రాంభద్రం, సునిల్‌పాట్నీ తదితరులు పాల్గొన్నారు.

‘సీపీఎస్‌ను రద్దు చేసేవరకు పోరాటాలు’

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: సీపీఎస్ రద్దుచేసేంత వరకు అవిశ్రాంతంగా పోరాటాలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరికిషన్ అన్నారు. మహబూబాబాద్‌లో మంగళవారం టీఎస్‌సీపీ ఎస్ఈఏ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మీకాంత్, రవీందర్, రఫీ, రాజేష్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, మైస శ్రీనివాస్, శ్రీశైలం, కోటేశ్వర్‌రావు, మల్లారెడ్డి, మహేష్, గుంషావళి, గణేష్, దేవేందర్, రాంజీ, కరణాకర్, వెంకటనారాయణ, రవి, సూర్యప్రకాష్, శ్రీరాములు, రామయ్య, మల్లయ్య, యాకన్న, శంకర్, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో..

ప్రభుత్వ ఉద్యోగులకు గుదిబండగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి వరంగల్ అధ్యక్షుడు తక్కెళ్ళ రవీందర్ అన్నారు. మంగళవారం డ్రైవర్ల సంఘం మానుకోట జిల్లా కన్వీనర్ ఎమ్డీ వలీపాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం రద్దుకోసం టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 30న వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి అర్బన్ జిల్లా కలక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొమురయ్య, శ్రీనివాస్, అఫేక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మండప నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలి

డీఎస్పీ బానోత్ రాజమహేంద్రనాయక్



పూజలు చేస్తున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

మహబూబాబాద్ క్రైం: సబ్-డివిజన్ వ్యాప్తంగా గణేష్ మండపాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మండప నిర్వాహకులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్సవాల్లో అపశృతులు లేకుండా నిర్వాహకులు రక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పట్టణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సెప్టెంబర్ 5న నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ జబ్బార్, ఎస్సైలు తిరుపతి, కమలాకర్, ట్రాఫిక్ ఎస్సై రవీందర్‌లతో పాటు 187 మంది వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

డీఎస్పీ ప్రత్యేక పూజలు...

మహబూబాబాద్ మునిసిపల్ 16వవార్డు పరిధిలో సాయిబాబా దేవాలయం రోడ్డులో కౌన్సిలర్ గుండా స్వప్నరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి డీఎస్పీ బి.రాజమహేంద్రనాయక్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... డివిజన్‌లో వివిధ మండలాల్లో నిమజ్జన కార్యక్రమాన్ని తొమ్మిదో రోజున నిర్వహించుకోవాలన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో పదకొండో రోజు సెప్టెంబర్ 5న నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ జబ్బార్, ఎస్సై తిరుపతి, ట్రాఫిక్ ఎస్సై అంబటి రవీందర్, తల్లాడ విజయ్‌కుమార్, గుండా రాజు, పెనుగొండ సదా, కొదుమూరి శివకుమార్, వినయ్, శివ, భరత్, బోనగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడి మండపాల్లో అన్నదానం



పర్వతగిరి గ్రామంలో అన్నదానం

కేసముద్రం : కేసముద్రం మార్కెట్‌రోడ్‌లోని పెద్దమిల్లు ఆవరణలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం రాత్రి భజన ఏర్పాటు చేశారు. అమినాపురానికి చెందిన అయ్యప్ప భజన మండలి బాధ్యులు రుద్ర శ్రీకాంత్, తరాల సంపత్, శీలం శ్రీను, కముటం శ్రీనులు భజన నిర్వహించారు. అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించారు. గార్లపాటి ప్రమోద్, లెంకలపెల్లి శ్రీనివాస్, కొత్తకొండ యాదగిరి, తొనుపూరి సాయి కృష్ణ, కొత్తకొండ ఆకాష్, భానుప్రకాశ్, అర్జున్ పాల్గొన్నారు.

నాయకపల్లిలో అన్నదానం...

గూడూరు రూరల్ : మండలంలోని నాయకపల్లిలో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బొలగాని గణేష్, తాటికొండ అశోక్, బానోత్ రఘురాం, గడ్డల రమేష్, బండారు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామంలో గోల్కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి, శనిగపురం గ్రామ శివారు ముత్యాలమ్మతండాలో 300 మందికి పర్వతగిరి గ్రామంలో టీడీపీ జిల్లా కార్యదర్శి భూక్య సునిత పాల్గొనగా 300 మందికి, అనంతారం గ్రామశివారు గాంధీపురంలో గండమల్ల తిరుపతి, అనిల్, చంద్రయ్య ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు రాజునాయక్, మార్నేని వెంకన్న, డాక్టర్ నెహ్రూరాథోడ్, బానోత్ రవికుమార్, దారావత్ వెంకన్ననాయక్, వాంకుడోత్ రాజేష్, నవీన్, భావ్‌సింగ్, దేవేందర్, ప్రకాష్, హరినాయక్, నరేష్, సాయిలు, రమేష్, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.



కేసముద్రంలో అయ్యప్ప భజన మండలి సభ్యులకు సన్మానం



గూడూరు నాయకపల్లిలో అన్నదానం నిర్వహిస్తున్న యువకులు

ఎంపీ సీతారాంనాయక్ రాజీనామ చేయాలి

ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంమూర్తినాయక్

మరిపెడ: ఎంపీ సీతారాంనాయక్ తక్షణమే రాజీనామా చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య రామ్మూర్తినాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనీయకుండా ములుగు ప్రాంతానికి తీసుకెళ్లేందుకు సీతారాం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న మానుకోటలోనే వర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జర్పుల రవీందర్, సురేష్, రవి, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


దంతాలపల్లిలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు.

మరిపెడ: మండలంలోని ఎల్లంపేట జడ్పీఎస్ఎస్‌లో మంగళవారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నరేష్‌కుమార్, పీఈటీ కిషన్, ఉపాధ్యాయులు శ్రీనాథ్, వెంకన్న, సతీష్, వనజ, శోభ, రాజు, సినీయర్ క్రీడాకారుడు భద్రయ్య రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఖో-ఖో పోటీలో పాల్గొన్న ఊహ, ప్రవళిక, అజయ్, వంద మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న ప్రత్యూషను సన్మానించారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సదర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకోని విద్యార్థులు క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం.విధుమౌళి, పీడీ దస్రూనాయక్, ఉపాధ్యాయులు కుమారస్వామి, రాంరెడ్డి, దర్గయ్య, ఫీరోజ్, చారి, తదితరులు పాల్గొన్నారు.

నాడు డీడీలు తీయమన్నారు.. నేడు చెల్లవంటున్నారు

వ్యవసాయ అధికారుల తీరుపై రైతుల ఆందోళన

తొర్రూరు: పంటల బీమా పథకంలో భాగంగా రైతులు పత్తి, మొక్కజొన్న పంటలకు సంబంధించిన డీడీలను జూలై 31న తీశారు. వ్యవసాయ అధికారులతో పాటు వివిధ ప్రధాన దినపత్రికల్లో జూలై 31 వరకు గడువు ఉందని తెలుపడంతోనే తాము డీడీలు తీసినట్లు మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన రైతు జెన్నపురెడ్డి సోమిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల స్థాయి వ్యవసాయ అధికారి సైతం సంతకాలు చేసి డీడీలు స్వీకరించి పంపారని తీరా ఇప్పుడు డీడీలు చెల్లవని జూలై 14 వరకే తీయాలని తెలపడంతో తమకు పంటల బీమా వర్తించకపోవడంతో పాటు ఒక్కొక్క రైతు రూ.200 వరకు నష్టపోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కంఠాయపాలెం గ్రామంలోనే పత్తికి ఎకరానికి రూ. 1650 చొప్పున 11 మంది రైతులు వేర్వేరుగా డీడీలు తీసినట్లు తెలిపారు.

వ్యవసాయ అధికారుల సమాచారం లోపం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు సునిల్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకన్న, ఉదయ్‌కుమార్, ఉదయ్‌పాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డీడీలను చూపుతున్న రైతులు

వీసీవోల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు: గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్య కోసం పనిచేస్తున్న సాక్షరభారతీ కోఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షరభారతీ కోఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వయోజన కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో రాజారాం, సంతోష్, దామోదర్, వెంకన్న,కవిత, రమ, వాణి, విజయ, అనిత, రాధిక పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: సాక్షరభారత్ వీసీవోలు, ఎంసీవోలకు ఉద్యోగభద్రత కల్పించి వేతన చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం రెండో రోజు ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరహార దీక్ష చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసీవో యాకయ్య మాట్లాడుతూ వీసీవోలకు నెలసరి వేతరం రూ. 15 వేలు, ఎంసీవోలకు రూ. 21 వేలుఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కృష్ణ, రవి, వెంకన్న, యాకయ్య, దస్రూ, శ్రీనివాస్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.


నర్సింహులపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలేనిరహార దీక్షలు చేస్తున్న వీసీవోలు

ఉద్యోగుల సాముహిక సెలవునకు మద్దతు

మరిపెడ: సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగుల సామూహిక సెలవుకు పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆసంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుడితి ఉపేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకన్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో రమేష్‌రెడ్డి, ఆర్ వెంకన్న, గండి కరుణాకర్, లింగాల మహేష్‌గౌడ్, లింగయ్య, నాగరాజు, నగేష్, జయపాల్, లెనిన్, రాందాస్, బాలు పాల్గొన్నారు.

చేతి వృత్తుల బలోపేతానికి ప్రభుత్వం కృషి


గ్యామతండా బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నర్సింహులపేట: రాష్ట్ర వ్యాప్తంగా చేతివృత్తుల బలోపేతానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని పడమటిగూడెం నుంచి శివారు గ్యామాతండా, బస్తరాంతండాలకు వేయించిన బీటీ రోడ్డున మంగళవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.3 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు వేయించామన్నారు. గ్రామంలోని గొల్ల కురుమ సొసైటీకి 39 యూనిట్లకు గాను రూ.70 లక్షల విలువైన 1400 గొర్రెలను 75 శాతం సబ్సిడీతో పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.7.5 కోట్ల విలువైన 15 వేల గొర్రెలను పంపిణీ చేశామన్నారు. రజకులకు రూ.250కోట్లు, నాయిబ్రాహ్మణులకు క్షౌరశాల ఏర్పాట్లకు రూ.250 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, ఎంపీపీ సంపెట సుజాత రాముగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాలసాని దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ వరప్రసాద్‌రావు, పశువైద్య శాఖ ఏడీ మనోహర్, వైద్యాధికారి ఝూన్సీ, ఎంపీటీసీ పాతూరి రమేష్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మందులఎల్లయ్య, కొమ్ముపుల్లయ్య, శ్రీశైలం, వెంకన్న, రామన్న, సత్తిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే కేసీఆర్ ధ్యేయం

దంతాలపల్లి: రైతులను రాజు చేయడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకల్లో వెంకన్న ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఎస్సారెస్పీ 60 డీబీఎం పనులు త్వరలో పూర్తి అవుతాయని రబీలో సాగునీరు అందించేందుకు కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, సర్పంచ్ కిషన్‌నాయక్, ఎంపీటీసీ కిషోర్, రాము, మల్లారెడ్డి, మధుకర్‌రెడ్డి, రఘునంధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంఘటితం కోసమే సమన్వయ కమిటీలు

చిన్నగూడూరు: రైతులను సంఘటితం చేసేందుకె సెప్టెంబర్ 1 నుంచి 9వరకు గ్రామాల్లో రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రెడ్యానాయక్ వెల్లడించారు. మంగళవారం ఉగ్గంపల్లిలో ఆయన మాట్లాడుతూ సర్వే కోసం సీఎం కేసీఆర్‌రూ.500కోట్లు కేటాయించారన్నారు. ఈనెల30న డోర్నకల్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మత్స్యశాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

ముదిరాజ్‌మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్

తొర్రూరు: మత్స్యశాఖ పర్యవేక్షక అధికారి కార్యాలయాన్ని తొర్రూరులో ఏర్పాటు చేయాలని తెలంగాణ ముదిరాజ్‌మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరిధిలో అనేక చెరువులు ఉన్నప్పటికి మత్స్యశాఖ పర్యవేక్షక అధికారుల కార్యాలయం లేకపోవడం వల్ల ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందకపోవడంతో పాటు చేపల పెంపకంపై సలహాలు, సూచనలు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాకయ్య, రమేష్, జి.చంద్రమూర్తి, ఏకాంబ్రం, వెంకన్న, బ్రహ్మాయ్య, మహేష్‌పాల్గొన్నారు.

గుర్తూరు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బుచ్చమ్మ

తొర్రూరు: మండలంలోని గుర్తూరు సర్పంచ్ గట్టు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పంచాయతీరాజ్ అధికారులు మంగళవారం ఉపసర్పంచ్ ఏర్పుల బుచ్చమ్మకు ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఆర్డర్ కాపీ అందించడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. చెక్‌పవర్ అనుమతి పత్రాన్ని సైతం అందించారు.కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేరుగు ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి మహేష్, పాల్గొన్నారు.

పందుల పెంపకానికి రూ. 5 లక్షలు ఇవ్వాలి

మరిపెడ: పందుల పెంపకానికి ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇవ్వాలని ఎరుకల హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాముల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీటీసీ శ్రీరాముల రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పందుల పెంపకానికి ప్రభుత్వమే స్థలాన్ని కేటాయించి, షెడ్ల నిర్మాణం చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. గిరిజన యూనివర్సిటీని మహబూబాబాద్ లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగిడి ఉపేందర్, కృష్ణ, వెంకన్న, రాగం మల్లయ్య, గుతుప వెంకన్న, రాయపురం సంపత్, కొమురయ్య పాల్గొన్నారు.

హైవేపై గుంతను పూడ్చాలి

దంతాలపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో 563 జాతీయ రహదారిపై ఏర్పడ్డ భారీగుంతను వెంటనే పూడ్చాలని టీడీపీ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ధర్మారపు యాకయ్య మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. రోడ్డు బాగుచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగేష్, కృష్ణ, వెంకట్ పాల్గొన్నారు.

అన్నదానం మహా గొప్పది

తొర్రూరు: అన్నదానం మహాగొప్పదని తొర్రూరు సీఐ వి.చేరాలు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్సై డి.రమణమూర్తి, లంక వంశీధర్‌రెడ్డి, రేవూరినర్సయ్య, చలువాది సత్యనారాయణ, కందగట్ల సోమశేఖర్, యాదగిరి, సోమయ్య, బుదారపు శ్రీనివాస్, పెరుమాండ్ల చక్రపాణి, జగదీశ్, మోహన్, కేవీసింగ్, రాజగోపాల్, లింగబ్రహ్మం, సోమన్న, నగేష్, రఘు పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ: అన్నం పరబ్రహ్మ స్వరూపమని సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మరిపెడలోని పూలబజార్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ, సర్పంచ్ పానుగోతు రాంలాల్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, దుప్పెల్లి మల్లయ్య, ఆనంద్, తోట శంకర్, దిగువ ప్రతాప్‌సింగ్, భట్టి రవి, మేన ఉపేందర్, రాంపెల్లి శివరాజ్,సత్తిరెడ్డి, మాధవి, శంకుతల పాల్గొన్నారు.


మరిపెడలోఅన్నదానం చేస్తున్న సీఐ



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఉపాధ్యాయుల మూకుమ్మడి సెలవు



ఈదులపూసపల్లిలో హెచ్ఎంకు మూకుమ్మడిగా సామూహిక సెలవు పత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో సెప్టెంబర్ 1న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనేందుకు మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులు మూకుమ్మడిగా హెచ్ఎంకు సెలవు పత్రాలను మంగళవారం అందించారు. 1 సెప్టెంబర్ 2004 నుంచి సీపీఎస్ విధానం అమల్లోకి వచ్చిందని దానిని నిరసిస్తూ సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం పిలుపునిచ్చారు.

మానుకోటలో పోస్టర్ ఆవిష్కరణ...

మహబూబాబాద్ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బలాష్టి రమేష్, చుంచు శ్రీశైలం, విద్యాసాగర్, చంద్రశేఖర్, సువర్ణ, నాగేశ్వర్‌రావు, నరేష్, హచ్చా, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మేరకు జాక్టో ఆధ్వర్యంలో డీఆర్వో రాంబాబు వినతి పత్రాన్ని అందజేశారు.

'వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి'

కేసముద్రం : వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2017-18లో భాగంగా కేసముద్రం మండలానికి రూ.98.35లక్షల విలువైన 838 యూనిట్లు కేటాయించారని వ్యవసాయాధికారి పెద్ది వాసుదేవరెడ్డి మంగళవారం తెలిపారు. 14 ట్రాక్టర్లు, ఒకటి మిని ట్రాక్టర్, వరి నాటు యంత్రం, పవర్ టిల్లర్, రెండు కోత యంత్రాలు, 9 స్ప్రేయర్లు, 4 ట్రాక్టర్ యంత్రాలు, 14 రోటవేటర్లు, 789 టార్పాలిన్లు, 3 సోలార్ ఫెన్సింగ్‌లు ఉన్నాయని తెలిపారు. వీటిలో ఎస్సీ, ఎస్టీలకు కొన్ని యూనిట్లు రిజర్వు చేశామన్నారు. ఈ యంత్రాలు పొందేందుకు దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదార్ పాస్‌పుస్తకం, 1బీ, ఆధార్‌కార్డు జిరాక్సులు, ఫొటో, బ్యాంకు కన్సెంట్ లెటర్, గ్రామపంచాయతీ తీర్మానం జత చేసి వ్యవసాయ కార్యాలయంలో వచ్చేనెల 25లోపు అందజేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు కులధ్రువీకరణ పత్రం జతచేయాలన్నారు.

రైతులకు సబ్సిడీపై పరికరాలు సిద్ధం

గూడూరు: గూడూరు మండలంలోని గిరిజన, గిరిజనేతర రైతుల కోసం వ్యవసాయ పనిముట్లు ఖరీఫ్‌లో సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయాధికారి రాకేష్ తెలిపారు. ఎల్‌పీపీ-వరి ట్రాక్టర్లు జనరల్ కేటగిరీలో 3, ట్రాక్టర్‌తో నడిచే పనిముట్లు ఎస్సీలకు 2, ఎస్టీలకు 1, స్ప్రేయర్లు జనరల్ కేటగిరిలో 6, ఎస్సీలకు 2, ఎస్టీలకు 1, రోటోవేటర్లు జనరల్ కెటగిరిలో 7, ఎస్సీలకు 2, ఎస్టీలకు 3, తాటిపత్రీలు జనరల్ కెటగిరిలో 145, ఎస్సీలకు 25, ఎస్టీలకు 40 కెటాయించినట్లు ఆయన తెలిపారు. రైతులు సెప్టెంబర్ 25 తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: అర్జున్‌రెడ్డి
ఎస్-2సినిమాస్: వివేకం, విఐపి-2, అర్జున్‌రెడ్డి, నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి, ఫిదా, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: డిజే దువ్వాడ జగన్నాథం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవిమాల్: వివేకం, లై,జయ జానకి నాయక
శ్రీదేవిమాల్: అర్జున్‌రెడ్డి,ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవిమాల్: విఐపి-2, నేనే రాజు

కాజీపేట

భవాని: అర్జున్‌రెడ్డి
శాంభవి: విఐపి-2

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : వివేకం
వెంకట్రామ : అర్జున్‌రెడ్డి
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : నేనే రాజు నేనే మంత్రి

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : అర్జున్‌రెడ్డి
అశ్విని : జయ జానకి నాయక
వెంకటేశ్వర : వివేకం

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిగ్నల్ లోపంతో నిలిచిన మణుగూరు

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : జిల్లాలోని కేసముద్రం-తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ల మధ్య మంగళవారం కాజీపేట నుంచి మణుగూరుకు వెళ్లే మణుగూరు ప్యాసింజర్ సిగ్నల్‌లో సాంకేతిక లోపం ఏర్పడడంతో అర్థగంటకు పైగా నిలిచిపోయింది. సిబ్బంది సిగ్నలింగ్‌కు మరమ్మతులు నిర్వహించడంతో రైలు యథావిధిగా కదిలి వెళ్లినట్లు ప్రయాణికులు తెలిపారు.

వ్యాగన్ లింక్ తెగి నిలిచిన గూడ్స్ రైలు

గార్ల(మహబూబాబాద్ జిల్లా) : గూడ్స్ రైలు వ్యాగన్ లింక్(డబ్బాల నడుమ లింక్) తెగిపోవడంతో సుమారు అర్థగంట సేపు నిలిచిన సంఘటన మంగళవారం గార్ల రైల్వే బ్రిడ్జిపై జరిగింది. ఖాజీపేట నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న గూడ్స్ రైలు గార్ల సమీపంలో పాకాల బ్రిడ్జిపైకి రాగానే వ్యాగన్ మధ్య లింక్ తెగిపోయింది. దీంతో గూడ్స్ రైలు సగం వ్యాగన్లు బ్రిడ్జిపై నిలిచిపోయాయి. అప్రమత్తమైన గార్డు వెంటనే వాకీటాకీతో డ్రైవర్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే రైలును నిలిపివేశాడు. సిబ్బంది మరమ్మతు చేసిన అనంతరం రైలును పంపించారు. దీంతో పుష్‌పుల్ ప్యాసింజర్, కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అర్థగంటకు పైగా ఆలస్యంగా నడిచాయి.

మేడారంలో పర్యటించిన పోలీసులు


మేడారం పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న పోలీసులు

మేడారం (జయశంకర్ జిల్లా) : తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో వచ్చే ఏడాది జరగబోయే సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఏర్పాట్లలో భాగంగా మంగళవారం జిల్లాలోని పోలీసుఅధికారులు మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా వారు రోడ్డు మ్యాప్, వీఐపీల భద్రత, పోలీసు ఉన్నతాధికారుల వసతిపై సమీక్షించారు. అదేవిధంగా నార్లాపూర్, కొత్తూరు, కాల్వపల్లి, కన్నెపల్లి, రెడ్డిగూడెం, ఎల్బాకలలో రోడ్లు, వాహనాల పార్కింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు దక్షిణామూర్తి, కేఆర్కే.ప్రసాద్, సీఐలు బాలాజీ, రఘుచందర్, శంకర్‌రెడ్డి, వేణు, రమేష్, మోహన్, ఏఆర్ఐ సతీష్‌కుమార్, ఎస్‌బీ సీఐ సతీష్‌కుమార్, ఎంటీవో సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు

● రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ● త్వరలోనే నియోజకవర్గానికి వస్తానని స్పష్టీకరణ


మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం సమర్పించి పరిస్థితిని వివరిస్తున్న ప్రహ్లాద్

ములుగు(జయశంకర్ జిల్లా) : ములుగు నియోజకవర్గంలోని పొలాలనుగోదావరి జలాలతో తడిపి సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు హామీ ఇచ్చారు. మధ్య, చిన్నతరహా సాగునీటి వనరులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ఆయామండలాలకు చెందిన సుమారు 500మంది రైతులు మంగళవారం మహబూబాబాద్ ఎంపీ అజ్మీరాసీతారాం నాయక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్ నియోజవర్గఇన్‌చార్జి అజ్మీరా ప్రహ్లాద్ నేతృత్వంలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీశ్‌రావును కలిసి సాగునీటి కష్టాలను ఏకరువు పెట్టి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తలాపున గోదావరి పారుతున్నా ములుగు నియోజకవర్గానికి నీరివ్వకపోవడం సరికాదన్నారు. ప్రతీ మండలానికి నీరు తరలించేలా అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ములుగు నియోజకవర్గంలో అవసరమైనన్ని ఎత్తిపోతల పథకాలు మంజూరు చేస్తానన్నారు. గౌరారం, కప్ప వాగుతో పాటు బూటారం, పాలవాగులపై చెక్‌డ్యాంలు నిర్మిస్తామని, లక్నవరం, మల్లూరు ప్రాజెక్టు, చక్రవర్తి మాటు, నల్లకుంట, లోకం చెరువులను ఆధునీకరిస్తామని చెప్పారు. పూర్తి స్థాయి నివేదికలను తెప్పించుకొని పరిశీలించి త్వరలోనే మంత్రి చందూలాల్‌తో నియోజకవర్గంలో పర్యటిస్తానని హరీశ్‌రావు తెలిపారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన తర్వాత ఆయన సూచన మేరకు రైతులు జలసౌధకు వెళ్లారు. అక్కడ మైనర్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ శ్యాంసుందర్‌తో భేటీ అయ్యారు. మండలానికి పది మంది చొప్పున రైతులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన అక్కడి సాగునీటి వనరుల పరిస్థితి, రైతులు చెప్పిన సమస్యలను రికార్డు చేసుకున్నారు.

ములుగుకు మంచి రోజులు : ఎంపీ

ములుగు నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి కష్టాలు తీరి మంచి రోజులు రానున్నాయని ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. మంత్రి హరీశ్‌రావును కలిసిన తర్వాత ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడారు. దేవాదుల పైప్‌లైన్ ద్వారా ఇప్పటికే వెంకటాపురం మండలంలోని 30 చెరువులను నింపేందుకు ప్రణాళిక సిద్ధమైందని చెప్పారు.



క్యాంపస్‌లో మహిళా హాస్టల్‌ను పరిశీలిస్తున్న న్యాక్ బృందం కన్వీనర్ గౌతం, కంప్యూటర్ సైన్స్ విభాగం వద్ద న్యాక్ బృందం, అధ్యాపకులు

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

● తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ఆరా ● కేయూలో రెండో రోజు న్యాక్ ప్రతినిధుల పర్యటన ● నేటితో ముగియనున్న పరిశీలన

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్) : నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం కాకతీయ యూనివర్సిటీలో రెండో రోజైన మంగళవారం తమ పర్యటనను కొనసాగించింది. న్యాక్ బృందానికి నేతృత్వం వహిస్తున్న ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతం వర్సిటీలోని అన్ని విభాగాలను సందర్శించారు. న్యాక్ ప్రతినిధులు గౌతం సన్యాల్, కన్హయ్య అహుజ, ఏపీ సింగ్ మద్నావత్, సీహెచ్‌పీ పాండే, సంజీవ్‌పురి, వైకే గుప్తా రెండు బృందాలుగా విడిపోయి క్షేత్ర స్థాయిలో పర్యటన సాగించారు. రసాయన శాస్త్ర విభాగం, ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లీష్ విభాగాలతో పాటు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, స్పోర్ట్స్ విభాగం, హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ సెల్, బీసీ విభాగాలను పరిశీలించారు. ప్రతీ విభాగంలో బోధన విధానాలు, మౌళిక వసతులపై పరిశీలన చేశారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల కిషన్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధిని వివరించారు.ఫ్యాకల్టీ, ల్యాబ్స్, సౌకర్యాలు, ప్లేస్‌మెంట్ వివరాలను నివేదించారు. అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టర్ రమాదేవి కంప్యూటర్ సైన్స్ విభాగం అభివృద్ధిని నివేదించారు.ఇంగ్లీష్ విభాగంలోనూ వివరాలను సేకరించారు. వీటితో పాటు పరిపాలన, అకడమిక్, అకౌంట్స్, యూజీసీ, సీడీసీ, అకడమిక్ అఫైర్స్, పరీక్షల నియంత్రణాధికారుల కార్యాలయాలను పరిశీలించి పనితీరును తెలుసుకున్నారు.

న్యాక్ కమిటీకి నేతృత్వం వహిస్తున్న ఎన్‌సీ గౌతం అంబేద్కర్ హాస్టల్‌ను స్వయంగా పరిశీలించారు. మొదటి గేటు వద్ద ఉండే మహిళా హాస్టల్స్‌ను కలియ తిరిగారు. విద్యార్థినులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను నోట్ చేసుకుని సమస్యలను తెలుసుకున్నారు. భోజనం నాణ్యత మొదలుకుని పనితీరు, మాట తీరు వరకు అన్ని అంశాలను సేకరించారు.

టాయిలెట్స్‌పై ప్రత్యేక దృష్టి..

న్యాక్ బృందం సభ్యులు తమ పర్యటనలో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయా డిపార్ట్‌మెంట్లకు వెళ్లినప్పుడు అధ్యాపకులు, విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్స్ ఎక్కడ ఉన్నాయని అడిగి మరీ పరిశీలించారు. బృందంలోని ఓ అధికారి మొత్తం ఇదే పనిమీద ఉన్నట్టుగా కనిపించింది. వివరాలు సేకరించి బయటకు వెళ్లే సమయంలో తనకు టాయిలెట్‌కు వెళ్లే అవసరం ఉన్నట్టుగా భ్రమింపచేస్తూ... 'టాయిలెట్స్ ఎక్కడ..?' అని అడిగి లోపలికి వెళ్లి వాటిని పరిశీలించారు. విద్యార్థులు ఉండే గదులు, పరిసరాలను పరిశీలించి నోట్ చేసుకున్నారు.

సోమ, మంగళవారాల్లో న్యాక్ ప్రతినిధులు క్యాంపస్‌లో పర్యటించడం ద్వారా అన్ని డిపార్టుమెంట్‌లు, హాస్టల్స్, కార్యాలయాల పరిశీలనను పూర్తిచేశారు. తాము సేకరించిన సమాచారం ఆధారంగా బుధవారం రిపోర్టు తయారు చేస్తారు. మధ్యాహ్నం తర్వాత సెనెట్ హాల్‌లో వైస్ చాన్స్‌లర్ ఆర్.సాయన్న, రిజిస్ట్రార్ కె.పురుషోత్తం, ఇతర అధికారులతో సమాలోచనలు చేస్తారు. తమ దృష్టికి వచ్చిన అంశాలపై చర్చిస్తారు. అనంతరం కేయూ అధికారులు కమిటీకి ఎగ్జిట్ సమావేశం ఏర్పాటు చేస్తారు. దీంతో న్యాక్ పర్యటన పూర్తవుతుంది. కాగా, న్యాక్ ప్రతినిధులు తమ రిపోర్టును కేంద్ర డైరెక్టర్ కార్యాలయానికి సమర్పించిన తర్వాత నెల, రెండు నెలల్లో కేయూకు గ్రేడ్ ప్రకటించే అవకాశం ఉంది.

పది రోజుల్లో కాళేశ్వరాలయ అభివృద్ధి పనులకు టెండర్లు : సీఎం

కాళేశ్వరం(జయశంకర్ జిల్లా) : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం అధికారులతో కాళేశ్వరం ఆలయం అభివృద్ధిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గతేడాది రూ.25కోట్ల నిధులు మంజూరు చేయడంతో వాటికి సంబంధించిన పనులపై సమావేశం నిర్వహించారు. 14 పనులకు ఎస్టిమేట్లు పూర్తయినట్లు అధికారులు వెల్లడించగా పది రోజుల్లో టెండర్లు పిలిచి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఐకే రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కాళేశ్వరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఎస్పీ ఎదుట ఇద్దరు మావోల లొంగుబాటు

ఏటూరునాగారం రూరల్ (జయశంకర్ జిల్లా) : ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే ఎదుట మంగళవారం లొంగిపోయారు. ఏటూరునాగారంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఏఎస్పీ వెల్లడించారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా సింగంపల్లి గ్రామానికి చెందిన పోడియం లక్కు 2011 సంవత్సరంలో ఊసూర్ కమాండర్ సోముడు ఆధ్వర్యంలో సీపీఐ (మావోయిస్టు పార్టీ)లో మిలీషియా సభ్యుడిగా చేరాడన్నారు. ఆ తర్వాత లక్కు 2014లో మిలీషియా ప్లటూన్‌సెక్షన్ కమాండర్‌గా ఎదిగి 2016 నుంచి ఊసూర్ కమాండర్ రమేష్ ఆధ్వర్యంలో పనిచేశారని అన్నారు. 2013లో సింగం వద్ద అంబుష్, 2016లో తావూర్‌గూడెం దగ్గర పోలీసులపై ఎదురుకాల్పులు, 2016 సెప్టెంబర్‌లో తుమ్మిరేని వద్ద ఎదురుకాల్పులు, 2017 జూన్‌లో పోలీసు ఇన్‌ఫార్మర్ నెపంతో సోడి భీమను హత్య చేసిన సంఘటనలో లక్కు ప్రధాన నిందితుడని ఏఎస్పీ తెలిపారు. అలాగే బీజాపూర్ జిల్లా సింగంపల్లి గ్రామానికి చెందిన సోడి లక్ష్మి ఆరవ తరగతి చదువుకునే రోజుల్లో విప్లవ పాటలు, సాహిత్యానికి ఆకర్షితురాలై 2016లో ఊసూర్ దళ కమాండర్ రమేష్ ఆధ్వర్యంలో మావోయిస్టు మిలీషియా సభ్యురాలిగా చేరిందని తెలిపారు. 2016సెప్టెంబర్‌లో తుమ్మిరేని వద్ద పోలీసులపై ఎదురుకాల్పులు, 2017 జూన్‌లో సోడి భీమ హత్య సంఘటనలో నిందితురాలని చెప్పారు. ఇరువురు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం లేక జనజీవన స్రవంతిలోకి వచ్చేందుకు ఏటూరునాగారంలో మంగళవారం లొంగిపోయారని ఏఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. మావోయిస్టు పార్టీలో పనిచేసే వారెవరైనా భయం లేకుండా పోలీసుల ఎదుట లొంగిపోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో వెంకటాపురం(నూగూరు) సీఐ రవీందర్, ఎస్సై బండారికుమార్ పాల్గొన్నారు.


మావోయిస్టుల లొంగుబాటు వివరాలను తెలుపుతున్న ఏఎస్పీ



చెల్పూర్‌లో కేటీపీపీ ఎదుట రిలే దీక్షల్లో పాల్గొన్న ఇంజనీర్లు

కేటీపీపీలో ఇంజనీర్ల రిలే దీక్షలు ప్రారంభం

గణపురం (జయశంకర్ జిల్లా) : ఆంధ్రా ఇంజనీర్లను వెంటనే వారి స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఇంజనీర్స్ అసోసియేషన్ టీఎస్‌పీఈఏ, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటి అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపురం మండలం చెల్పూర్‌లోని కేటీపీపీ ముందు మంగళవారం ఇంజనీర్లు రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ ఉద్యోగులవిభజన స్థానికత ఆధారంగా పూర్తి చేయాలన్నారు. ఆంధ్రా ఉద్యోగులను వెంటనే స్వస్థలాలకుపంపి తెలంగాణ ఉద్యోగుల పదోన్నతులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఇంజనీర్లకు ఇచ్చిన ప్రమోషన్ల మీద రిలీవ్ అయిన ఆంధ్రా ఇంజనీర్లు కోర్టుకు వెళ్లారన్నారు. కోర్టు ఆదేశాలతో యాజమాన్యం ప్రమోషన్లను వెనక్కి తీసుకోడానికి సిద్ధమవుతుందని వారు తెలిపారు. నాయకులు మల్లయ్య, సంతోష్, నరేష్, రామకృష్ణ, చంద్రశేఖర్, సుజిత్, తిరుపతి తదితరులు దీక్షలో కూర్చోగా వారికి కేటీపీపీలోని ఇంజనీర్లు సంఘీభావం తెలిపారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి : టీపీటీఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి

ములుగు (జయశంకర్ జిల్లా) : కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్‌ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బి.కొండల్‌రెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు హట్కర్ సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి కొండల్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకుడు కె. వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి బి.రమేష్, జి.నటరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టడంతో పదవీ విరమణ అనంతరంపొందే ప్రయోజనం ఎంత వస్తుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. ఈ విధానం అమలైతే ఉద్యోగుల వృద్ధాప్య జీవితం అంధకారంగా మారుతుందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ రద్దు కోసం జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలనిపిలుపునిచ్చారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టీచర్స్ ఫెడరేషన్ నాయకులు సోమేశ్వర్, సారయ్య,సేవానాయక్, మోహన్‌బాబు, ముకుందరెడ్డి,సత్యనారాయణ, కర్నాకర్, సంపత్, మల్లయ్య పాల్గొన్నారు.

జానపద కళలకు పూర్వవైభవం తేవాలి

జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా



మహబూబాబాద్ పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

మహబూబాబాద్ అగ్రికల్చర్ : జానపద కళలను అందరూ బతికించుకుని పూర్వ వైభవం తేవాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళా దినోత్సవం సందర్భంగా మంగళవారం జానపద కళాజాతర కార్యక్రమం జరిగింది. ఈ కళాజాతరను రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జేసీ కె.దామోదర్ రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి అయూబ్‌అలీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఎన్ గార్డెన్‌లో రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రీతిమీనా జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. గ్రామీణ కళలు, జానపద కళలను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఊపిరి పోసిన జానపద కళలకు పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. జేసీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ జనం నోళ్లలో నిత్యంనానే జానపదాలే నిజమైన కళారూపాలన్నారు. ఈ కార్యక్రమంలో చిందుయాక్షగానం, చిరుతల భజ నం, బేతాళుడి కథ, తదితర 50 బృందాలు తమ కళారూపాలు ప్రదర్శించాయి. ఈకార్యక్రమానికి ముందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి బస్టాండ్ మీదుగా మథర్‌థెరిస్సా సెంటర్ వరకు విన్యాసాలతో కళాప్రదర్శన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జోనల్ అధ్యక్షుడు గడ్డం సుధాకర్, జిల్లా అధ్యక్షుడు నాగేంద్రచారి, కార్యదర్శి గంగుల శ్రీనివాస్, తెలంగాణ సాంస్కృతిక సారథి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కొమరి వెంకన్న, వెంకన్న పాల్గొన్నారు.

నిలకడగా ప్రణిత్‌తేజ్ ఆరోగ్యం

తల్లిదండ్రులను పరామర్శించిన ఉన్నతాధికారులు

నేడు బ్లూలైన్ ప్రైవేట్ ఆస్పత్రిలో బాలుడికి శస్త్ర చికిత్స



ఆస్పత్రిలో బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న అధికారులు

దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా): అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వేడి పాలలో పడి తీవ్రంగా గాయపడి హన్మకొండలోని బ్లూలైన్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సోమారపు ప్రణిత్‌తేజ్‌ను మంగళవారం ఉమ్మడి జిల్లా ఆర్జేడీ రాములు, జిల్లా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, మహిళా శిశుసంక్షేమ శాఖ ఆర్గనైజర్ చింతల భారతి రెడ్డి, వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కమరున్నీసాబేగంలు పరామర్శించారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ 2వ అంగన్‌వాడీ సెంటర్ బాలుడు ప్రణిత్‌తేజ్ సోమవారం ఆడుకుంటూ వేడి పాలగిన్నెలో పడిపోవడంతో 45శాతం కాలిపోయినట్టు పీహెచ్‌సీ వైద్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా బాలుడికి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డులో వైద్యం అందించారు. శిశు సంక్షేమ శాఖ ఎంత ఖర్చయినా భరిస్తామనడంతో మంగళవారం హన్మకొండలోని బ్లూలైన్ ప్రైవేటు ఆస్పత్రికి బాలుడిని తరలించగా మెరుగైన వైద్యం అందిస్తున్నారు. విధి నిర్వహణలో టీచర్ నిర్లక్ష్యం కారణంగానే సంఘటన జరగడంతో టీచర్, ఆయాను తొలగించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కలెక్టర్ ప్రీతిమీనా, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి ఎప్పటికప్పుడు ప్రణిత్‌తేజ్ ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారన్నారు. ప్రణిత్‌తేజ్‌కు బుధవారం శస్త్ర చికిత్స(కోలాజీన్ చికిత్స) చేయనున్నట్టు వైద్యులు తెలిపారు. ఈ మేరకు రూ.80 వేల చెక్కును ఆస్పత్రి పేరిట అందించనున్నామని లేనినా తెలిపారు. బాలుడికి వైద్య ఖర్చులు ఎంతైనా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని తల్లిదండ్రులకు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

ప్రణిత్‌తేజ్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు నివేదికలు..

ఈ నెల 28న వేడి పాల గిన్నెలో పడి తీవ్ర గాయలపాలైన ప్రణిత్‌తేజ్ ఆరోగ్య పరిస్థితిని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి రోజు వారీగా నివేదికను కోరడంతో ఐసీడీఎస్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. బాలుడికి నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు రోజు శిశు సంక్షేమాధికారులు సమీక్షించాలని విజయేంద్రబోయి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నిర్వహించనున్న శస్త్ర చికిత్సపై మంగళవారం నివేదికను పంపామని లేనినా తెలిపారు.



వరంగల్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్‌ఎం అమిత్‌వర్ధన్

ప్రయాణికులకు వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి

వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లలో డీఆర్‌ఎం అమిత్‌వర్ధన్ తనిఖీలు

గిర్మాజిపేట(వరంగల్) : వరంగల్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ అమిత్‌వర్ధన్ ఆదేశించారు. సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గది, ఆర్‌పీఎఫ్, ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్ల మరమ్మతు చేయాలనిఅన్నారు. అదనపు సీసీ కెమెరాలను మంజూరుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. స్వచ్ఛ్ రైలు పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వచ్ఛ్‌మరుగుదొడ్ల కార్యక్రమం చేపట్టడంతో డీఆర్‌ఎం అమిత్‌వర్ధన్ సాయంత్రం 4నుంచి 5.30 గంటల వరకు వరంగల్ రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేసిన అనంతరం రోడ్డు మార్గంలో వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. ముందుగా ఆయన సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గదిని తనిఖీ చేసి మరుగుదొడ్లను పరిశీలించారు.జనరల్ వెయిటింగ్ హాల్‌ను మరింతగా మెరుగుపరచాలని చెప్పారు. అక్కడి నుంచి ఆర్‌పీఎఫ్ ఠాణాకు వెళ్లి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును సీఐ నర్సింహ వివరించారు. అలాగే రేకుల షెడ్‌లో ఉన్న ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ వర్షం పడితే పైకప్పు కురుస్తుండడంతో ఫైళ్లు తడుస్తున్నాయని ఎస్సై ఎస్.శ్రీనివాస్ చెప్పగా డీఆర్‌ఎం మరమ్మతు చేయించాలని అక్కడే ఉన్న ఐఓడబ్ల్యూ అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ ప్రయాణికుల వసతులు తదితర విషయాలను స్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు డీఆర్‌ఎంకు వివరించారు. ఈ తనిఖీల్లో రైల్వే డివిజనల్ వివిధ విభాగాల అధికారులు డాక్టర్ సుమిత్‌వర్మ, మనోహర్ రెడ్డి,అనిల్‌కుమార్, పూర్ణచందర్, శ్రీనునాయక్, స్థానిక సిసిఐ రాజ్‌గోపాల్, సిటిఐ బి.శ్రీనివాసరావు, సిబిఎస్‌ఆర్ రాంనాయక్, ఐఓడబ్లు అధికారి సత్యనారాయణ, టెలి ఇంజనీయర్ వెంకటేశ్వర్లు, హెల్త్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌ద్వివేది, ఆర్‌పీఎఫ్ ఎస్సై క్రాంతి కుమార్, జీఆర్‌పీ ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాజీపేటలో రైల్వే డీఆర్‌ఎం..

కాజీపేట : కాజీపేటలో మంగళవారం దక్షిణమధ్య రైల్వే డీఆర్‌ఎం అమిత్‌వర్ధన్ ప్రత్యేక తనిఖీలు చేశారు. దానాపూర్‌ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన డీఆర్‌ఎం కాజీపేటలో దిగి ముందుగా రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ప్లాట్‌ఫారాలు, క్యాంటిన్, స్టాల్స్, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులను తనిఖీ చేశారు. స్టేషన్‌లో వెయిటింగ్ హాల్‌లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్లాట్‌ఫారాలు, మరుగుదొడ్లు అనుకున్న స్థాయిలో పరిశుభ్రంగా లేవని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని మందలించారు. అనంతరం రైల్వే కమ్యూనిటీ హాల్‌లో సేఫ్టీ విభాగం ఉద్యోగులు, అధికారులతో డీఆర్‌ఎం అమిత్‌వర్ధన్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రైల్వే శాఖ పూర్తిగా సేఫ్టీ విభాగంపైనే ఆధారపడి నడుస్తుందన్నారు.

ఆంధ్రజ్యోతి
9
డోర్నకల్
మహబూబాబాద్ ● బుధవారం 30 ఆగస్టు 2017
డోర్నకల్ । కురవి । గార్ల । బయ్యారం । కొత్తగూడ । గంగారం

ఎన్పీఆర్డీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సయ్యద్ ఖాజా



కురవి : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండలంలోని నల్లెల్ల గ్రామానికి చెందిన సయ్యద్ ఖాజా ఎన్నికయ్యారు. ఆగస్టు 27, 28 తేదీల్లో సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఆయనను ఎన్నుకున్నారు. 2010లో ఎన్పీఆర్డీ స్థాపించిన నాటి నుంచి వికలాంగుల సమస్యలపై ఖాజా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. వికలాంగుల సమస్యలపై నిరంతరం పోరాడుతానన్నారు.

'దళితులపై దాడుల్ని అరికట్టలేని అసమర్ధ పాలకులు'



సమావేశంలో మాట్లాడుతున్న మురళి

గార్ల: పాలకుల అసమర్ధత వల్లే దళితులపై దాడులు జరుగుతున్నాయని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గిన్నారపు మురళి అన్నారు. మంగళవారం గార్లలో జరిగిన దళిత సంఘాల ఐక్య వేదిక సదస్సులో ఆయన మాట్లాడుతూ ఏపీలో గరిగపర్రు ఘటన మరువక ముందే ఏఎస్‌పేటలో దళితులపై దాడులు జరగడం కుల వివక్షతకు నిదర్శనమన్నారు. కుప్పరపుపాడులో దళితులను సాంఘీక బహిష్కరణ చేయడం సమాజం తలదించుకునే సంఘటనన్నారు. సదస్సులో కేవీపీఎస్ నాయకుడు చింతా ఎల్లయ్య, మాలమహానాడు నాయకుడు రాజశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లెనిన్, ఇమ్మడి వెంకన్న, ఎన్ వెంకటేష్, పూర్ణ, హరినాయక్ పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య

కొత్తగూడ: యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని భారత్ అభివృద్ధికి కృషి చేస్తున్న బీజేపీ పార్టీపురోగతి కోసం యువత సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య పిలుపునిచ్చారు. కొత్తగూడలో నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3న జిల్లాలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా మండలంలోని వివిధ పార్టీలకు చెందిన 40మంది యువకులు బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ , ఈసం నరేష్, భూర్క సారంగపాణి, యాదగిరి మురళి, వజ్జ రవి, మల్లెల సందీప్, కంగాల శేఖర్, కిశోర్, రమేష్,



సమావేశంలో మాట్లాడుతున్న యాప సీతయ్య

గణేష్, మహిపాల్, పాఖాల స్వామి, అశోక్, భూర్క శ్రీశైలం, మునీందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లను ఉద్యోగులుగా గుర్తించాలి

డోర్నకల్ : రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డీలర్ల సంఘం మండల ఉపాధ్యక్షుడు బాదావత్ రాజారాంనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గొల్లచెర్ల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు చాలిచాలనీ కమీషన్‌లతో దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం డీలర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు.

భక్తి శ్రద్ధలతో ఆర్‌జేధర్మ్

డోర్నకల్ : జైన్ మార్వాడిలు అత్యంత పవిత్రంగా నిర్వహించే దస్ లక్ష్మణ్‌పర్వ్ వేడుకలు డోర్నకల్‌లో మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మెయిన్‌బజారులోని ఆదినాథ్ భగవాన్ మందిరంలో జైన్‌భగవాన్‌కి ప్రత్యేకంగా పాలతో అభిషేకాలు నిర్వహించారు. జైన్ మార్వాడి మహిళలు భక్తి గీతాలు ఆలపించారు.

రేపు టీఆర్ఎస్ మండల సమావేశం

కొత్తగూడ: కొత్తగూడలో ఈనెల 31న టీఆర్ఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు కొట్టెం బుచ్చయ్య తెలిపారు. కొత్తగూడలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సమావేశానికి ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా ప్రహ్లాద్ హాజరవుతున్నారని చెప్పారు. అన్ని గ్రామ కమిటీల నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించారు. సమావేశంలో డిల్లీ మోహన్‌రావు, కాసర్ల సాంబయ్య, సిరిగిరి సురేష్, సత్యం, వేణు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం సత్యనారాయణ

గార్ల: పొదుపు సంఘాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో జరిగిన స్వయంకృషి మండల సమాఖ్య 10వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వంత కాళ్లపై నిలబడేందుకు బ్యాంకుల వద్ద తీసుకున్న రుణాలతో వ్యాపారాలు కుటీర పరిశ్రమలు నెలకొల్పి ఎదగాలని కోరారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తోటి వారికి రుణం పొందే అవకాశాలను కల్పించాలని కోరారు.

మండల సమాఖ్య నూతన కార్యవర్గం

గార్ల మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా భూక్య అనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా సైదమ్మ, కార్యదర్శిగా మోత్కూరి స్వరూపరాణి, సహాయ కార్యదర్శిగా శైలజా, కోశాదికారిగా లక్ష్మీ ఎన్నికయ్యారు.

హరిత సైకిల్‌యాత్రకు అనూహ్య స్పందన

డోర్నకల్ : కురవి నుంచి ఆరంభమైన నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ హరితయాత్ర 7 మండలాల మీదుగా కొనసాగుతూ మంగళవారం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా పరిధిలోని 16 మండలాలలో యాత్ర నిర్వహిస్తానన్నారు. ఇప్పటి వరకు కురవి, కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, బయ్యారం, గార్ల మండలాల పరిధిలోని 105 గ్రామాల్లో సైకిల్‌పై ప్రచారం నిర్వహించానన్నారు. ఎంపీపీ మేకపోతుల రమ్యశ్రీనివాస్, జడ్పీటీసీ కేశబోయిన స్వరూపకోటిలింగం, సర్పంచ్ మాద లావణ్య, కో ఆప్షన్ సభ్యులు ఎంఏ.వాజీద్, ఆర్ఐ సూరయ్య, రెవెన్యూ, మండల ప్రజాపరిషత్ ఉద్యోగులు స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద ఆమెకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ సుభాని, అజ్మీర లక్ష్మణ్‌నాయక్, ఆరిపాక రాజేష్, సమీర్, సుమ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



సూదనపల్లిలో టీఆర్ఎస్‌లో చేరుతున్న టీడీపీ, కాంగ్రెస్‌వార్డు సభ్యులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్

కురవి : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, నిరంతరం ప్రజల కోసం పనిచేసే శ్రమజీవినని అన్నారు. మండలంలోని సూదనపల్లి గ్రామంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకంతో డోర్నకల్ ప్రజలు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, దేశంలో జనరల్ స్థానంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఎవరికి లేదన్నారు.

నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సీటుకు గ్యారెంటీ లేదని పరోక్షంగా కాంగ్రెస్ ఇన్‌చార్జి జాటోతు రాంచంద్రునాయక్‌ను ఉద్దేశించి అన్నారు. కార్యకర్తలను ఆదుకుంటానన్నారు. సర్పంచ్ ధన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడీపీ, కాంగ్రెస్ వార్డు సభ్యులు గార్ల రాజు, ఇర్రి సరస్వతి సుధాకర్ టీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు తోట లాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, ప్రతాపని రాజేశ్వర్‌రావు, కన్నెగంటి వెంకటరమణ, వెంపటి శ్రీను, అడిదల దేవేందర్ పాల్గొన్నారు.

వీరభద్రుడి సన్నిధిలో రాజనాల శ్రీహరి

కురవి : కురవి శ్రీవీరభద్రస్వామి సన్నిధిలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకోవడం అదృష్టంగా పేర్కొన్నారు. ఆయన వెంట విశ్వనాథప్రకాష్, గంద్రకోటరాంచందర్ ఉన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న రాజనాల శ్రీహరి

'ఉద్యమాన్ని కొనసాగిస్తాం'

కురవి: సీపీఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టేంత వరకు నిరంతర ఉద్యమాలు కొనసాగిస్తామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఆవారి శ్రీనివాస్, టీసీపీఎస్ఈఏ జిల్లా కార్యదర్శి గుండ్ల విజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ఉద్యోగుల ధర్నా వాల్‌పోస్టర్‌ను మంగళవారం కురవిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన జీవోలు 653, 654, 655లను రద్దుచేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్, టీపీటీఎఫ్ నాయకులు జి.బాలునాయక్, ఎస్‌కె. యాఖుబ్, మధుసూధన్, ఎస్‌కె సలీమ్, జి.సునిత, బి.శివ, వినోద్‌కుమార్, టి.కరుణ, ఎ.శ్రీనాథ్, మాధవి, ప్రేమ్‌కుమార్, గోపి పాల్గొన్నారు.

పెద్ద కిష్టాపురంలో వైద్య శిబిరం

గార్ల: మండలంలోని పెద్ద కిష్టాపురంలో మంగళవారం వైద్యులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా మలేరియా అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే చేపట్టి జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. రోగులకు శిబిరంలో చికిత్సలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మురికి నీటి గుంతలు, సైడ్ డ్రైయినేజీలో బ్లీచింగ్ చల్లారు. పరిశరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్‌లాల్, సర్పంచ్ బుజ్జి, ముల్కనూరు పీహెచ్‌సీ వైద్యులు సతీష్ కుమార్, డీఐవో అంబరీష్, సావిత్రి, కామేశ్వరీ, రాధాకృష్ణ, గోపీకృష్ణ, వీరన్న పాల్గొన్నారు

అంబేద్కర్‌నగర్‌లో అన్నదానం

డోర్నకల్ : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డోర్నకల్ అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొత్తపేట కిరాణంలో చోరీ

బయ్యారం : మండలంలోని కొత్తపేట గ్రామంలోని ఓ కిరాణంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లోని రావి వీరభద్రరావుకు చెందిన జీసెస్ గ్రేస్ కిరాణంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. షాపు తాళాలు పగులగొట్టి రూ.5వేల నగదు అపహరించినట్లు తెలిపారు.


బయ్యారంలో నాకా బంది

బయ్యారం : మండలంలో సోమవారం తెల్లవారు జామున పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాలను తనిఖీ చేశారు. ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మొత్తం 54 వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు వాహనాల్లో నిషేదిత వస్తువులు, నల్లబెల్లం, గుట్కాలు రవాణ జరుగుతున్నాయా అనే కోణంలో తనిఖీ చేశారు. ఏఎస్ఐ అహ్మాద్ నేతృత్వంలో ఈ తనిఖీలు నిర్వహించారు.

వాగ్ధానాల అమలులో పాలకులు విఫలం

బయ్యారం : వాగ్ధానాల అమలులో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి మండా రాజన్న ఆరోపించారు. మంగళవారం బయ్యారంలో విలేకరులతో మాట్లాడుతూ దళితులకు 3ఎకరాల భూ పంపిణీ, పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, కేజీటుపీజీ ఉచితవిద్య, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణలో విఫలమయ్యారన్నారు. సమావేశంలో యాదగిరి, వెంకన్న, చంటి, పెంటయ్య, శ్రీను, వీరన్న, మోహన్, కరీం, యాకూబ్, రాము పాల్గొన్నారు.

సర్కారీ దవాఖానాల్లో రోగులకు మందుల పంపిణీలో పారదర్శకతను పెంపొందించే దిశగా ప్రవేశపెట్టిన 'ఈ-ఔషధి' సాఫ్ట్‌వేర్ వినియోగంలో అవాంతరాలు ఎదురవుతున్నాయి.. గత మార్చి నుంచే ఈవిధానం అమల్లోకి వచ్చినప్పటికీ ఇప్పటిదాకా నిర్వహణ గాడిన పడలేదు. వైద్యులు, ఫార్మసిస్టుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఓపీకి వచ్చే రోగుల వివరాలు, వారికి రాసిన మందుల చిట్టాను ఎప్పటికప్పుడు ఈ-ఔషధి సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడం లేదు. ఇందులో తమ తమ దవాఖానాలకు అవసరమైన మందుల వివరాలతో సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు ఇండెంట్ పెట్టడానికి వాడి వదిలేస్తున్నారు. ఫలితంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో బృహత్తర లక్ష్యం నీరుగారుతోంది.



హాతవిధీ 'ఈ-ఔషధి'

- 'ఈ-ఔషధి' సాఫ్ట్‌వేర్ వినియోగంలో సర్కారీ దవాఖానాల వెనుకంజ
- వైద్యులు, ఫార్మసిస్టులు చొరవ చూపకపోవడంతో కానరాని సత్ఫలితాలు
- ఆన్‌లైన్‌లో రోగులు, ఔషధాల వివరాల నమోదులో నిర్లక్ష్యం

❑ జనగామ, ఆంధ్రజ్యోతి

ప్రభుత్వ ఆస్పత్రుల సేవలను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రవేశపెట్టిన సరికొత్త యత్నం 'ఈ-ఔషధి' సాఫ్ట్‌వేర్. దీని వినియోగం జనగామ జిల్లాలోని దవాఖానల్లో ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది. గత మార్చి నుంచి ఈ విధానం అమల్లోకి వచ్చినప్పటికీ ఇంకా గాడిలో పడలేదు.

నమోదుచేయాల్సిన వివరాలివీ..

- ఓపీ విభాగానికి వచ్చే రోగుల ఆధార్ కార్డు నంబర్‌ను ఈ-ఔషధిలో నమోదు చేయాలి.
- వైద్య పరీక్షల సమాచారం పేర్కొనాలి.
- డాక్టర్ రాసిన మందుల లిస్ట్‌ను అప్‌లోడ్ చేయాలి.
- ఏయే రకాల మందులు అందించారనే దానిపై విభజనాత్మక సమాచారం పొందుపర్చాలి.

ప్రయోజనాలివీ..

- సాఫ్ట్‌వేర్‌లో వివరాలు నమోదుచేస్తే అటు రోగులకు, ఇటు వైద్యులకు ఎంతో సౌకర్యం ఉంటుంది.
- రోగి ఇప్పటివరకు తీసుకున్న మందుల చిట్టాను ఎల్లవేళలా ఆన్‌లైన్‌లో సాఫ్ట్‌వేర్‌లో చూడొచ్చు.
- రోగి పేరు, అతడికి చికిత్స అందించిన డాక్టర్ పేరు ఉంటాయి. భవిష్యత్తులో అతడు వేరే ప్రాంతంలోని సర్కారు దవాఖానలో చికిత్సపొందాల్సి వస్తే అక్కడ ఆన్‌లైన్‌లో వివరాలన్నీ ప్రత్యక్షమవుతాయి. రోగి ఆధార్‌కార్డు నంబర్‌తో గతంలో అతడు పొందిన వైద్యసేవల వివరాలు వస్తాయి.
- ఇక మెడికల్ రిపోర్ట్‌ల అవసరం లేదు. ఆధార్ కార్డు నంబర్ ఉంటే చాలు.. ఆస్పత్రికి వెళ్లి 'ఈ ఔషధి'లో రోగి ఆధార్ కార్డు నంబర్ కొట్టగానే ఆన్‌లైన్‌లో మెడికల్ రిపోర్టులు కనిపిస్తాయి.
- ఈ- ఔషధి సాఫ్ట్‌వేర్ వాడకంతో ఎప్పటికప్పుడు జిల్లాలోని మందుల నిల్వల వివరాలను అధికారులు తెలుసుకోవచ్చు. ఏయే మందులున్నాయి? ఎన్ని ఉన్నాయి? అనేది ఆన్‌లైన్‌లో చూడొచ్చు.

అమలులో అవాంతరాలు..

ఈ- ఔషధి కింద రోగి వివరాలను నమోదు సక్రమంగా చేయడం లేదు. ఇంటర్నెట్ సమస్యను చూపి కొందరు అంటుండగా, మరికొందరు కేసీఆర్ కిట్ తదితర వివరాలకే సమయం సరిపోతోందని చెబుతున్నారు. ఓపీ సంఖ్య తక్కువగా ఉండేప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోనూ రోగి వివరాల నమోదులో నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఈ సాఫ్ట్‌వేర్ వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారిస్తే సాఫ్ట్‌వేర్ వినియోగం పకడ్బందీగా జరుగనుంది.

అక్రమాలకు అడ్డుకట్ట

- **మందుల విక్రయాలు** : కొంతమంది సిబ్బంది ప్రైవేటు ఆస్పత్రులు, మెడికల్‌షాపులకు ప్రభుత్వ మందులు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ-ఔషధి సాఫ్ట్‌వేర్‌లో వివరాలు నమోదు చేయడం మొదలైతే ఇలాంటి అక్రమాలకు తెరపడుతుంది.
- **యూసీ సమర్పించకుండానే..** : ఏరియా ఆస్పత్రులు, జిల్లా దవాఖానాల్లో ప్రభుత్వం సరఫరా చేసే మందులు సరిపోకుంటే, సంబంధిత బడ్జెట్‌లో 20 శాతం నిధులు వెచ్చించి బయటి నుంచి ఔషధాలు కొనొచ్చు. ప్రభుత్వానికి యుటిలైజేషన్ సర్టిఫికెట్(యూసీ) సమర్పించకుండానే ఆయా దవాఖానాలు అక్రమాలకు పాల్పడుతున్నాయన్న విమర్శలున్నాయి.



పనిఒత్తిడితో సంపూర్ణంగా అమలు కావడంలేదు

ఈ- ఔషధి విధానం జిల్లా వ్యాప్తంగా 70 శాతం ఆస్పత్రులలో ప్రారంభించినప్పటికీ సంపూర్ణంగా అమలు కావడంలేదు. మందుల ఇండెంట్ నమోదుకు మాత్రం సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నాం. ఓపీ రోగుల వివరాల నమోదులో వెనుకంజలో ఉన్న మాట వాస్తవమే. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ విధానాన్ని అమలు చేయాలని ఆయా ఆస్పత్రుల వైద్యాధికారులకు ఆదేశాలు జారీచేశాం.

- డాక్టర్ అన్నప్రసన్నకుమారి, డీఎంహెచ్‌వో, జనగామ

చదువులు మధ్యలో ఆపేసినవారికి, బడికి వెళ్లి చదువుకోలేకపోయిన వయోజనులకు స్వాగతం పలుకుతున్నాయి సార్వత్రిక విద్యాకేంద్రాలు. చదవడం, రాయడం తెలిసినవారు నేరుగా ఓపెన్ టెన్త్‌లో, పది పాసైనవారు ఓపెన్ ఇంటర్‌లో అడ్మిషన్ పొందొచ్చు. గత శుక్రవారం నుంచే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవగా, సెప్టెంబర్ 4 దాకా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుముతో సెప్టెంబర్ 5 నుంచి 14 వరకు ఫీజు చెల్లించే వెసులుబాటు కల్పించారు. విద్యార్హతలు పెంచుకొని భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని భావించే చిరుద్యోగులకు ఇది సువర్ణావకాశం. అంతేకాకుండా ఓపెన్ ఇంటర్ పూర్తిచేసినవారు ఎంసెట్, డీఎడ్, లాసెట్ పరీక్షలు రాయొచ్చు. ఆయా కోర్సుల్లోనూ చేరి ఉన్నత విద్యలు పూర్తి చేయొచ్చు.



వయోజనులకు ఓపెన్ ఛాన్స్

సార్వత్రిక విద్యా కేంద్రాలతో ఆగిపోయిన చదువులు కొనసాగించే అవకాశం

కనీస విద్యార్హతను సముపార్జించుకునే సులువైన మార్గమిదే • సెప్టెంబరు 4 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు

జిల్లాలవారీగా ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు

జిల్లా	టెన్త్	ఇంటర్
జనగామ	11	13
వరంగల్ అర్బన్	10	14
వరంగల్ రూరల్	14	16
మహబూబాబాద్	16	18
జయశంకర్	17	18

❑ వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్

ఓపెన్ స్కూళ్ల పనివేళలు అభ్యర్థులందరికీ ఎంతో అనుకూలంగా ఉంటాయి. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు వారు ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రాల్లో తరగతులు నిర్వహిస్తారు. వీటిలో ప్రతీ ఆదివారం, నెలలో రెండో శనివారాల్లో తరగతులు జరుగుతాయి. విద్యా సంవత్సరంలో మొత్తం 30 కాంటాక్ట్ క్లాసులు ఉంటాయి. తరగతులకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లే విద్యార్థులకు సమకూర్చుతారు. విద్యార్థులు కనీసం 24 కాంటాక్ట్ క్లాసులకు కచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. వీటికి హాజరై అసైన్‌మెంట్లను పూర్తి చేసిన విద్యార్థులే పరీక్ష ఫీజు చెల్లించేందుకు అనుమతిస్తారు. విద్యార్థులు తమకు ఇచ్చిన స్టడీ మెటీరియల్స్‌లోని పాఠ్యాంశాలను చదివి కాంటాక్ట్ తరగతుల్లో సందేహాలను నివృత్తి చేసుకోవాలి.

ప్రవేశాలకు అర్హతలివీ..

- ఓపెన్ టెన్త్‌లో అడ్మిషన్లు పొందగోరే అభ్యర్థులు ఆగస్టు 2017 నాటికి 14 సంవత్సరాలు, ఇంటర్‌లో ప్రవేశం పొందేందుకు 15 ఏళ్లు ఉండాలి. ఎలాంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.
- పదోతరగతిలో చేరాలంటే చదవడం, రాయడంపై అవగాహన ఉంటే చాలు.
- ఇంటర్‌కైతే పది పాసై ఉండాలి.
- ప్రవేశ దరఖాస్తుతో పాటు వయసు ధ్రువీకరణ పత్రం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల కేటగిరీలకు చెందిన అభ్యర్థులు ఆయా కేటగిరీల ధ్రువపత్రాలను జతపర్చాలి.

ప్రవేశ పరీక్ష ఫీజుల వివరాలివీ..

- పదోతరగతి జనరల్ కేటగిరీకి చెందిన పురుషులు రూ.1000, దరఖాస్తు ఫీజు రూ. 100తో కలిపి మొత్తం రూ.1100 చెల్లించాలి.
- మిగిలిన అన్ని కేటగిరీలకు చెందిన మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల కేటగిరీలకు సంబంధించిన పురుషులు దరఖాస్తు ఫీజు రూ.100తో కలిపి మొత్తం అడ్మిషన్ ఫీజు రూ.700 చెల్లించాలి.
- ఇంటర్‌కైతే జనరల్ కేటగిరీకి చెందిన పురుషులు రూ.1100 అడ్మిషన్ ఫీజు, రూ.200 దరఖాస్తు ఫీజుతో మొత్తం రూ.1300 చెల్లించాలి.
- ఇతర కేటగిరీలకు చెందిన వారైతే అడ్మిషన్ ఫీజు రూ.800తో పాటు రూ.200 దరఖాస్తు ఫీజు మొత్తం రూ.1000 చెల్లించాలి. ఈ ఫీజులను మీసేవలో మాత్రమే చెల్లించాలి.

ఏప్రిల్, మేలో ఎగ్జామ్‌లు..

- పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక్కో సబ్జెక్టుకు రూ.100 చొప్పున చెల్లించాలి.



- టెన్త్‌లో ప్రాక్టికల్స్ కలిగిన సబ్జెక్టు పరీక్ష ఫీజుకు అదనంగా రూ.50 చెల్లించాలి.
- ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ. 150 చొప్పున ప్రాక్టికల్స్ సబ్జెక్టుకు అదనంగా రూ.100 చొప్పున మీసేవా కేంద్రాల్లో చెల్లించాలి.
- ఫీజులు చెల్లించిన విద్యార్థులకు ఏప్రిల్ లేదా మే నెలల్లో జరిగే పరీక్షలకు అనుమతిస్తారు.

మార్కుల బదలాయింపునకు అవకాశం

రెగ్యులర్ పది, ఇంటర్ పరీక్షలు రాసి ఫెయిలైన విద్యార్థులు ఓపెన్ స్కూల్ పరీక్షలు రాస్తే రెగ్యులర్ కోర్సుల్లో ఫెయిల్ అయినప్పటి నుంచి అయిదేళ్లలోపు ఓపెన్ స్కూల్లో చేరితే ఓ వెసులుబాటు ఉంది. రెగ్యులర్ పది, ఇంటర్‌లలో పాసైన వాటిలో నుంచి ఏవైనా రెండు సబ్జెక్టుల మార్కులను వారు ఓపెన్ సర్టిఫికెట్‌కు బదలాయించుకునే అవకాశం ఉంది. టెన్త్‌లో హిందీ మార్కులను బదలాయించుకునే అవకాశం మాత్రం ఉండదు. ఇలా మార్కులు బదలాయించుకున్న విద్యార్థులు మిగతా మూడు సబ్జెక్టులకు పరీక్ష రాస్తే సరిపోతుంది. మార్కులను బదలాయించుకునేందుకు పదిలో సబ్జెక్టుకు రూ.100 చొప్పున, ఇంటర్‌కు రూ.150 చొప్పున ప్రవేశ సమయంలో అదనంగా చెల్లించాలి.

సబ్జెక్టులివీ..

- తెలంగాణ ఓపెన్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదోతరగతిలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, ఒరియా మాధ్యమాల్లో బోధన ఉంటుంది. ఏదైనా ఒక దానిని ఎంపిక చేసుకోవచ్చు.
- ఇంటర్‌కు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో ఒక దాన్ని ఎంపిక చేసుకోవాలి.
- పదోతరగతిలో సబ్జెక్టులను మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూపు ఏలో భాషలు, గ్రూపు బిలో ప్రధాన సబ్జెక్టులు, గ్రూపు సీలో వృత్తివిద్యా కోర్సులు ఉంటాయి. గ్రూపు ఏ, బీల నుంచి కనీసం రెండు సబ్జెక్టుల చొప్పున మొత్తం ఐదు సబ్జెక్టులను విద్యార్థులు తమకు నచ్చినవి ఎంపిక చేసుకోవచ్చు.
- ఇంటర్‌లో గ్రూపు ఏలో భాషలు, గ్రూపు బీలో ఆప్షనల్స్, గ్రూప్ సీలో వృత్తివిద్యా కోర్సులు ఉంటాయి.
- విద్యార్థులు గ్రూపు ఏలో ఇంగ్లీష్‌తో పాటు నచ్చిన భాషను ఒకదానిని ఎంపిక చేసుకొని గ్రూపు సీలో వారికి నచ్చిన గ్రూపు కాంబినేషన్లను ఎంపిక చేసుకోవాలి. వృత్తి విద్యా కోర్సులను ఎంపిక చేసుకోవచ్చు.

చిరుద్యోగులు పనిచేస్తూ చదువుకోవచ్చు



గృహిణులు, చిరుద్యోగులు చదువుకోవడానికి ఇది చక్కటి అవకాశం. ఎలాంటి అర్హతలు లేకుండా ఓపెన్ స్కూల్లో పదోతరగతి ప్రవేశాలు పొందొచ్చు. చిరుద్యోగులు వారి విద్యార్హతలు ఈ విధానంలో పెంచుకునే వీలుంది. గృహిణులు ఇంటి పని చేసుకుంటూనే చదువుకునే వెసులుబాటు ఉంది.

- సున్నం శ్రీనివాసాచారి, ఇన్‌చార్జి ఆర్‌జేడీ, వరంగల్

దళారులను ఆశ్రయించొద్దు



ఓపెన్ స్కూల్లో ప్రవేశాల కోసం దళారులను ఆశ్రయించొద్దు. సమీప అధ్యయన కేంద్రాల్లోని ప్రధానోపాధ్యాయులను లేదా ఉపాధ్యాయులను మాత్రమే సంప్రదించాలి. పాస్ గ్యారంటీ కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు. రెగ్యులర్ పాఠశాలల్లో చదువుకోలేని వారికి ఇది సువర్ణావకాశం.

- మురాల శంకర్‌రావు, కోఆర్డినేటర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్స్

"విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి"

- ప్రజాప్రతినిధులు, అధికారుల మాట

❑ మహబూబాబాద్ ఎడ్యుకేషన్

ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు కోటలు దాటినా.. చేతలు గడప దాటడం లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు క్రీడాభాగ్యం దక్కని తీరు గురించి తెలుసుకుంటే ఎవరైనా ఇదే అభిప్రాయానికి వచ్చేస్తారు.. పాఠశాల దశ దాకా ఆటల్లో ఆరితేరిన ఎందరో విద్యార్థులు గవర్నమెంటు కాలేజీల గడపతొక్కేసరికి క్రీడలకు దూరమవుతున్నారు.. ఇందుకు కారణం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏ ఒక్క కాలేజీలోనూ ఫిజికల్ డైరెక్టర్(పీడీ) లేకపోవడమే. జూనియర్ కళాశాల అంటే చదువులకు మాత్రమే పరిమితమనే అభిప్రాయం వచ్చేలా నిర్వహణ తీరు ఉందనేది దాచినా దాగని సత్యం. ఈ ప్రతికూల ముద్రను తొలగించుకునే దిశగా అడుగులుపడాల్సిన అవసరం ఉంది.

కొత్త జిల్లాలు ఏర్పడినా..

జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు క్రీడాభ్యాసం అనేది కలగానే మిగిలిపోయింది. ప్రభుత్వం క్రీడా సామగ్రిని అందిస్తున్నా.. దాన్ని విద్యార్థులకు అందించి వినియోగంలోకి తెచ్చేందుకు ఫిజికల్ డైరెక్టర్లు(పీడీలు) లేరు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా అన్ని కళాశాలల్లోనూ ఇదే పరిస్థితి. కొత్త జిల్లాలు ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా ఒక్క కళాశాలకు కూడా పీడీని నియమించకపోవడం గమనార్హం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో..

జూనియర్ కాలేజీలు	49
మొత్తం విద్యార్థులు	14,624
ప్రథమ సంవత్సరం	7721
ద్వితీయ సంవత్సరం	6903

ప్రభుత్వం నిర్లక్ష్యం.. విద్యార్థుల్లో నైరాశ్యం

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా జూనియర్ కాలేజీల్లో పీడీల నియామకానికి బాటలు పడటం లేదు. ఫలితంగా పదోతరగతి తర్వాత క్రీడల్లో రాణించాలని భావించిన పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులను నైరాశ్యం ఆవరిస్తోంది. తమకెంతో ఇష్టమైన క్రీడలో నైపుణ్యాన్ని పెంచుకునే అవకాశం లేకపోయిందని ఎంతోమంది వాపోతున్నారు. ఒకవేళ గవర్నమెంటు జూనియర్ కాలేజీల్లో పీడీలను నియమించి, విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు అందిస్తే ఎన్నో సత్ఫలితాలు వస్తాయి. ఎంతోమంది విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో సీట్లు పొందే అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలోనూ క్రీడా కోటా ఎంతో తోడ్పడుతుంది.

క్రీడా సామగ్రి అందినా.. ఫలితం సున్నా

విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు ప్రభుత్వం వివిధ క్రీడలకు సంబంధించిన కిట్‌లను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పంపిణీ చేసింది. ఈవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 49 కళాశాలలకు క్రీడా కిట్లు అందాయి. వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్యారంబోర్డు, క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, షటిల్‌బ్యాట్లు, షాట్‌పుట్, జావలిన్ త్రో, టెన్నికాయిట్, డిస్కస్‌త్రో, టెన్నిస్‌బాల్, స్కిప్పింగ్, స్పోర్ట్స్‌డ్రెస్, గాలిపంపులను కళాశాలలకు పంపిణీచేశారు. ఇవన్నీ అందడం ఒక ఎత్తు.. వాటిని వినియోగంలోకి తేవడం మరో ఎత్తు. వినియోగంలోకి తెచ్చే పనే పడకేసింది.

మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల



0/49

ఉమ్మడి జిల్లాలోని జూనియర్ కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్లు లేరాయె..

- మైదానాలు, క్రీడా సామగ్రి ఉన్నా.. ఆటలాడించే వారే లేకపాయె..
- ఏళ్లుగా భర్తీకి నోచుకోని పీడీ పోస్టులు
- క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహం కరువు

జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు, పీడీల సంఖ్య

జిల్లా	కళాశాలలు	ప్రథమ	ద్వితీయ	మొత్తం	పీడీలు
వరంగల్ అర్బన్	09	2056	2321	4377	0
వరంగల్‌రూరల్	11	1209	980	2189	0
మహబూబాబాద్	10	1440	1280	2720	0
జయశంకర్	12	1554	1450	3004	0
జనగామ	07	1462	862	2324	0
మొత్తం	49	7721	6903	14,624	0



ప్రాచీన ఆలయాలకు దూపం, దీపం నామమాత్రం

- డీడీఎం స్కీం ద్వారా ఒక్కో ఆలయానికి నెలకు రూ.6 వేలు
- నిధుల వినియోగంపై పర్యవేక్షణ కరువు
- పలు కోవెలల్లో పూజాదికాల నిర్వహణ అంతంతే..

❑ పోచమ్మమైదాన్ (వరంగల్ అర్బన్ జిల్లా)

చారిత్రక ప్రాధాన్యం, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం సంతరించుకున్న ప్రాచీన ఆలయాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నెన్నో ఉన్నాయి. ఇటువంటి ఎన్నో కోవెలలు దూప,దీప నైవేద్యాలకు నోచుకోని పరిస్థితిని గతంలో ఎదుర్కొనేవి. ఈ పరిస్థితిని మార్చి, ప్రాచీన దేవాలయాలకు నిత్యం దూప,దీప నైవేద్యాలు అందించేందుకు ప్రవేశపెట్టిన పథకమే డీడీఎం. దీని అమలుపై పర్యవేక్షణ కొరవడింది. పూజాదికాలు నిర్వహించేందుకు ప్రతినెలా ప్రభుత్వం నుంచి అందుతున్న రూ.6వేలను సద్వినియోగం చేసుకుంటున్న ఆలయాలు ఎన్ని? అనే దిశగా ఆరా తీసిన దాఖలాలే లేవు. వివరాలివీ..

ప్రాచీన ఆలయాలను తెరిపించి, వాటికి దూపదీప నైవేద్యాలు సమర్పించేందుకు నాటి సీఎం వైఎస్ఆర్ దూప, దీప నైవేద్యాలు (డీడీఎం) స్కీమ్‌ను ప్రవేశపెట్టారు. అప్పట్లో ఈ పథకం కింద ఎంపిక చేసిన ఒక్కో ప్రాచీన ఆలయంలో దూప,దీపాలు అందించేందుకు ప్రతినెలా రూ.2500 చెల్లించేవారు. రాష్ట్ర విభజన అనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీడీఎం సాయాన్ని రూ.6వేలకు పెంచారు. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ఆయా ఆలయాల అర్చకుల ఖాతాల్లో జమచేస్తున్నారు. ఆ రూ.6 వేలతో పూజాదికాలు నిర్వహిస్తున్నారు అర్చకులు.

స్కీం పరిధిలో 285 ఆలయాలు..

దూప, దీప నైవేద్యాల స్కీం కింద ఉమ్మడి వరంగల్ జిల్లాలో 285 ప్రాచీన ఆలయాలను ఎంపిక చేశారు. ఇందులో అధిక శాతం ఆలయాలు గ్రామీణ ప్రాంతాలలోనే ఉన్నాయి. ఇలా సుదూరంగా ఉన్న ఒక్కో గుడికి, ఒక్కో విశిష్టత , చారిత్రక నేపథ్యం ఉన్నాయి. ఆలయాలలో పూజలు నిర్వహించే అర్చకులే ప్రస్తుతానికి దూపదీప నైవేద్యాల పథకం అమలు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

'పలు'చగా నిధుల వినియోగం..

డీడీఎం స్కీం పరిధిలోని పలు ఆలయాల్లో దూప, దీప నైవేద్యాల నిర్వహణ సరిగ్గా జరగడం లేదనే ఆరోపణలూ వస్తున్నాయి. పలుచోట్ల వారానికి ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే దూప, దీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా దూప దీప నైవేద్యాలు సమర్పించే ఆలయాలు ఏ మేరకు ఉన్నాయనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో నిధుల వినియోగం మరింత పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన అవసరం ఉంది. డీడీఎం స్కీం ద్వారా అందే ప్రతీపైసా సద్వినియోగం అయ్యేలా చూడాలి.

‘భిన్న పరీక్ష’ నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.
ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.
ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..
1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..
టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.
టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి
సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు
సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు
సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్
సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ధాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం
సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు
సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్
సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం
సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు
సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి
బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి
డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్
సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 67
ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు**: 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు
ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 66
టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.
వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. **భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?**
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్
2. **భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?**
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి
3. **భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
4. **భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?**
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి
5. **భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ
6. **కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?**
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ
7. **భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ
8. **రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?**
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ
9. **రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా
10. **రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ
11. **భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?**
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్
12. **రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
13. **రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?**
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు
14. **రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?**
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి
15. **రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?**
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
16. **షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

17. **పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు
18. **రాష్ట్రపతి పదవీకాలం?**
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు
19. **రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?**
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. **రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?**
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ
21. **లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?**
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు
22. **రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?**
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ
23. **1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?**
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు
24. **రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?**
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ
25. **రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?**
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత
26. **రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?**
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?**
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం
28. **మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా
29. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?**
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ
30. **ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?**
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4
31. **ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?**
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ
32. **80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?**
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది
33. **ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?**
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు
34. **భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?**
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ
35. **తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?**
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్
36. **భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?**
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ
37. **భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్
38. **భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?**
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ
39. **ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి
40. **భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్
41. **సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి
42. **ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?**
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్
43. **రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?**
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్
44. **ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?**
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17
45. **రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?**
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్
46. **ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?**
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా
47. **జాకీర్ హుస్సేన్ మరణానంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?**
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా
48. **రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?**
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు
49. **ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?**
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
50. **భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు					
		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ


ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతోమంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో


డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి




ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా? : జాతీయం

జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 2.40,9.00
- కూకట్‌పల్లి 1.40,10.25
- అత్తాపూర్ 1.15,10.20
- రాధికా - కాప్రా 1.40PM
- ఉప్పల్ 10.50,4.40,7.25
- PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15
- PVR మాదాపూర్ - 10.40PM
- PVR పంజాగుట్ట - 4.00PM
- PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM
- INOX బంజారాహిల్స్ - 7.05PM
- INOX కాచిగూడ - 2.05PM
- అమీర్‌పేట్ - 1.40PM
- Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
- Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
- Cinépolis అత్తాపూర్ - 4.30PM
- TIVOLI - 1.20,7.00,10.15
- కొంపల్లి 1.10,7.25PM
- దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
- ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
- ఎల్.బినగర్ - 4.15PM
- హన్మకొండ 7.40, 10.40
- GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
- వరంగల్ 12.10,3.35,6.45PM
- ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
- లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా - చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా సినిమా - జహనుమా	సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి	మెట్రో ఎ/సి - బహదూర్‌పుర
శ్రీసాయిరాజా - ముషీరాబాద్	యాకుత్ మహల్ డీలక్స్ - యాకుత్‌పుర
యాదగిరి - సంతోష్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

INDRA FILMS RELEASE

సూపర్ హిట్ బొమ్మ... 2వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
- PVR ఎ/సి - 1.35,7.20,10.20
- PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
- PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
- PVR 10.30,2.20,4.30,7.35,10.45
- INOX ఎ/సి - 2.00,4.35,10.15
- INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
- AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
- SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
- Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
- Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
- Cinépolis ఎ/సి - 1.30,10.20
- Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
- దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
- ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
- ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
- ASIAN - అత్తాపూర్ 1.30,10.20
- ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
- MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
- ASIAN శ్రీదేవి - హన్మకొండ
- GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15

గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30

టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM

గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	సీతారామా - మణుగూరు	కేజేఆర్ ఎ/సి భువనగిరి
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	విమల్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - కరీంనగర్	అలంకార్ - సూర్యాపేట	మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీనివాస - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర - నల్గొండ	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	రంగా 70 ఎ/సి - వనపర్తి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	భవాని 70 ఎ/సి - పరిగి	కళాంజలి ఎ/సి - ఇల్లందు

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

- PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
- PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
- PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
- PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
- INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
- INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
- AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
- ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
- Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
- Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
- Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
- TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
- సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
- దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
- ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
- లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
- ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
- ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
- ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
- ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
- Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
- ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
- ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30	ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.15	స్వప్న - కాటేదాన్ 11.15,6.00
సప్న - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00	కళ్యాణి - బోయినపల్లి 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	శారదా - కాప్రా 11.00,2.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	సాయికృష్ణ ఎ/సి - పరిగి	అశోకా - నిజామాబాద్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తిరుమలగిరి	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	రాజశ్రీ ఎ/సి - రాయకల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శాంతి ఎ/సి - కామారెడ్డి	వెంకటేశ్వర - తొర్రూర్	పద్మనాభ - రాయచూర్	లక్ష్మీ - మహబూబాబాద్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	సినీమ్యాక్స్ - జహీరాబాద్	శివే 70 ఎ/సి - గంగావతి	కృష్ణ టాకీస్ - సత్తుపల్లి
శాంతి ఎ/సి - మర్రిపెడ	శ్రీనివాస ఎ/సి - తాండూర్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్	

విజయవంతమైన 6వ వారం



అంజలి - సికింద్రాబాద్

- PVR - కూకట్‌పల్లి
- AMEERPET - అమీర్‌పేట్
- Cinépolis - కూకట్‌పల్లి
- Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట	ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ - హన్మకొండ
లక్ష్మి 70 ఎ/సి - శంకరంపేట్	GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ - నిజామాబాద్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్	వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్	వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం	

ప్రాచీన కళలకు ప్రాణ ప్రతిష్ఠ

కళావారధులుగా నిలుస్తున్న జిల్లా కళాకారులు
కోలాటానికి ఆదరణ తెస్తున్న శ్రీ వాసవి నటరాజ మహిళా బృందం
నాలుగేళ్లుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ప్రదర్శనలు
జడకొప్పు కళను ప్రజల్లోకి తీసుకెళ్తున్న శ్రీరామగిరి కళాకారులు
రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శనలు..

జడకొప్పు కళకు పూర్వవైభవం..

నెల్లికుదురు : భారతీయ జానపద కళారూపాలు అంతరించిపోతున్న నేటిరోజుల్లో జానపదకళలకు ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నారు మండలంలోని శ్రీరామగిరి కళాకారులు. అంతరించిపోయిన జడకొప్పు కోలాటంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది పలువురి ప్రశంసలు పొందుతున్నారు. జానపద కళాకారులను పోత్సహించాలనే ఉద్దేశంతో కళాకారుడు ఆదూరి కళాధర్‌రాజు సారథ్యంలో 1985లో శ్రీరామగిరిలో శ్రీకృష్ణరాయ కళావేదిక ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీవివేకానంద కళామండలిని స్థాపించారు. అప్పటి నుంచి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు జడకొప్పు కళారూపాన్ని జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అనేక సందర్భాల్లో ప్రదర్శనలు చేసి గుర్తింపు పొందారు. ఈక్రమంలోనే ఆయనకు, బృందం సభ్యులకు సత్కారాలు దక్కాయి.

నియమనిష్ట, ఏకాగ్రతోనే...

జడకొప్పు కోలాటంలో పైభాగంలో ఉన్న కర్రకు వృత్తాకారంలో ఉన్న గిరికను ఏర్పాటు చేసి, గిరుకకు 12 తాళ్లను ఏర్పాటు చేయాలి. 12మంది కళాకారులు ఒకచేతిలో తాడు. మరోచేతిలో చిరుతలు మోగించుకుంటూ 32 అడుగులతో లయబద్ధంగా అటూ ఇటూ తిరుతూ పాటలు పాడుతూ విన్యాసాలు చేస్తున్న పరంపరలో 12 తాళ్ల పెనవేసుకొని ఒక రకమైన జడ అల్లిక ఏర్పడుతుంది. జడ అల్లిక మధ్య భాగం వరకు చేరుకున్న క్రమంలో వ్యతిరేక దిశలో లయబద్ధంగా 32 సార్లు అడుగులు వేయడంతో అల్లుకున్న జడ విడిపోతుంది. జడ అల్లుకోవడం, విడిపోయే దృశ్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధలను చేస్తాయి. కళాకారుడి తనువు, మనస్సు, ఏకాగ్రాత ఉంటేనే జడకొప్పు విన్యాసం సఫలమవుతుంది. 12 మంది కళాకారులు 32 అడుగులలో ఏ ఒక్క అడుగు తప్పు వేసిన జడకొప్పు విఫలమవుతుంది. అందుకే ప్రతీకళాకారుడి దృష్టి విన్యాసంపై ఉండాలి.

శ్రీరామగిరి కళాకారుల ప్రదర్శనలు..బహుమతులు

◆ 1998లో జూన్‌లో ద్రావిడియన్ యూనిర్సిటి కుప్పం, ద్రవిడియన్ లింగ్విస్టిక్ అసోసియేషన్ తిరువనంతపు రం, ఇంటర్‌నేషనల్ స్కూల్ ఆఫ్ లింగ్విస్టిక్, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన 26వ ఆలిండియా కాన్ఫరెన్స్‌లో జడకొప్పు కోలాటంలో ప్రథమ బహుమతి పొందారు. ◆ 2003 ఫిబ్రవరిలో సౌత్‌జోన్ కల్చరల్ సెంటర్ తాంజావూరు, ఏపీటూరిజం, తిరుమలతిరుపతి దేవాస్థానం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జనపదకళలల్లో ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు గెలుచుకున్నారు. ◆ 2004లో వరంగల్‌లో నిర్వహించిన జానపద గిరిజన పీటం దశాబ్ధి ఉత్సవాలలో ప్రథమ బహుమతి గెలుపొందారు. ◆ 2015లో జనవరిలో వరంగల్ దూరదర్శన్ వారు నిర్వహించిన జానపదకళోత్సవంలో జడకొప్పుకోలాటం ప్రదర్శించారు. అదే ఏడాది వరంగల్‌లో నిర్వహించిన నార్త్‌అమెరికన్ తెలుగు అసోసియేషన్ నాటాసేవాడేస్ జానపద కళల పోటీలలో రాష్ట్రస్థాయిలో నగదు బహుమతలు, ప్రశంసపత్రాలు పొందారు.

జానపద కళలను కాపాడుకోవాలి..

ఆదూరి కళాధర్‌రాజు కళాకారుడు, శ్రీరామగిరి



జానదకళలను కాపాడాల్సిన బాధ్యత కళాకారులందరిపైనా ఉంది. జానపదకళలతో సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను ఎండగట్టవచ్చు. నీతి, నిజాయితీలను ప్రోత్సహించవచ్చు. ప్రభుత్వ ప్రొత్సాహం, ప్రజల మద్దతు ఉంటే భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింప జేసే జానపద కళలు పదికాలాల పాటు మనుగడ సాధిస్తాయి.



జడకొప్పు కోలాటం వేస్తున్న శ్రీరామగిరి కళాకారులు



కలెక్టర్ ప్రీతిమీనా చేతులమీదుగా బహుమతి అందుకుంటున్న బృందం



మానుకోటలో కోలాటం వేస్తున్న మహిళా కళాకారిణులు

కోలాట కళకు జీవం..

మహబూబాబాద్‌టౌన్ : కూచిపూడి, కథాకళి, భరత నాట్యం క్లాసికల్‌గా మారిపోయాయి. డిస్కో డ్యాన్స్ నుంచి బ్రేక్ డ్యాన్స్ ఆపై స్పీడ్ డ్యాన్స్, డిస్కోథెక్‌లకు క్రేజ్ పెరిగింది. అయితే మానుకోటలోని కొంతమంది మహిళా కళాకారిణులు మాత్రం మన సంప్రదాయ కోలాట కళను కాపాడే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. పర్వదినాలు, ప్రత్యేక సందర్భాల్లో కళా ప్రదర్శనలిస్తూ భవిష్యత్‌తరాలకు కళను సజీవంగా అందించే ప్రయత్నం చేస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శ్రీ వాసవి నటరాజ వీరభద్ర మహిళా కోలాటం బృందంపై ప్రత్యేక కథనం...

2013లో శ్రీ వాసవి నటరాజ వీరభద్ర మహిళా కోలాటం..

2013లో శ్రీ వాసవి నటరాజ వీరభద్ర మహిళా కోలాట బృందం ఆవిర్భవించింది. పట్టణానికి చెందిన సుమారు 40 మంది మహిళలు బృందంగా ఏర్పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా కంకిపాడు మండలం కోలవెన్ను గ్రామానికి చెందిన కోలాట మాస్టర్ బాబు దాలియ్యను గురువు దాలియా వద్ద 2013 సంవత్సరంలో నెల రోజుల పాటు శిక్షణ పొందారు. ఆతర్వాత బృందంలోని సీనియర్ సభ్యుల్లోనే ఇద్దరిని గురువులుగా ప్రకటించుకుని వారి ఆధ్వర్యంలో అప్పటి నుంచి క్రమం తప్పకుండా శిక్షణ పొందుతూ అనేక దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటు వస్తున్నారు. ఇప్పుడు కోలాట బృందం సభ్యులు 200 మందికి చేరుకున్నారు. వీరే కాకుండా మానుకోట పట్టణంలో అనేక కోలాట బృందాలు ఏర్పడ్డాయి.

ఉభయ రాష్ట్రాల పుణ్య క్షేత్రాల్లో ప్రదర్శన...

మానుకోటకు చెందిన శ్రీవాసవి నటరాజ వీరభద్ర మహిళా కోలాట బృందం ఆ ప్రాంతానికి పరిమితం కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తమ కోలాట ప్రతిభను చాటుతూ తెలంగాణ సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటుతున్నారు. వరంగల్‌లోని శ్రీభద్రకాళి అమ్మవారి గుడిలో నవరాత్రి ఉత్సవాల్లో కోలాటం వేశారు. చెల్పూరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి, మహబూబాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ అనంతారం స్వయంబూ శ్రీవేంకటేశ్వరస్వామి, కురవి శ్రీవీరభద్ర స్వామి దేవాలయాల్లో ప్రదర్శనలిచ్చారు. భద్రాచలంలో శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో సహా రెండు రాష్ట్రాల్లోని అన్ని పుణ్యక్షేత్రాల్లో బృం దం సభ్యులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకే..

డి. సుజాత, కోలాట బృందం ఆర్గనైజర్, మానుకోట



రోజు రోజుకు కనమరుగవుతున్న సంస్కృతి, సంప్రదాయలను భావితరాలకు అందించేందుకు కోలాట బృందంగా ఏర్పడి తమ వంతు కృషి చేస్తున్నారు. దేవుడికి ఇష్టమైన కోలాటాన్ని నేర్చుకుని పుణ్యక్షేత్రాల్లో కోలాటం వేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆధ్మాత్మిక చింతన పెంపొందించడంతో పాటు మహిళల్లో ఆరోగ్యాన్ని సంరక్షించుకునే వ్యాయామం కోలాట నృత్యంలో ఉంటుంది. అన్ని పుణ్యక్షేత్రాల్లో తమ బృందం ప్రదర్శనలిచ్చి మానుకోట కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలలకు చాటుతున్నాం.